
# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 01, ఆగష్టు 2025 | 16 పేజీలు

16వ పేజీలో...

## సకల సౌకర్యాలతో మండల కార్యాలయాలు

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి




మూడు నెలల్లో తుది నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సుప్రీం కోర్టు ఆదేశాలు

త్వరలోనే న్యాయ నిపుణులతో చర్చిస్తానని స్పీకర్ స్పందన

స్పీకర్ నిర్ణయంపై భద్రాచలం ఎమ్మెల్యే భవితవ్యం

స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఉప ఎన్నిక వేడి

### ఉత్కంఠకు మరో మూడు నెలలు

# గడువు

2వ పేజీలో...

ఉప ఎన్నికల ప్రస్తావనపై భద్రాచలం ప్రజల అయోమయం

అసెంబ్లీ ఎన్నికల వేళ భద్రాచలం ఓటర్ల నాడి వేరు. ఈ నియోజకవర్గ ప్రజల తీర్పు విలక్షణమైనది. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక బీ -ఫామ్‌పై గెలిచిన అభ్యర్థుల్లో ఎన్నికల ఫలితాల అనంతరం అదే పార్టీలో కొనసాగారు. దురదృష్టవశాత్తు భద్రాచలంలో గెలిచిన అభ్యర్థి సదరు పార్టీ అధికారంలోకి రాకపోగా ... ఎమ్మెల్యే అనే కనీస మర్యాదలు కూడా దక్కకుండా పోయాయి. ఇది జీర్ణించు కోలేని ప్రజలు ఎన్నడూ భద్రాచలం గడ్డపై ఎగరని జెండా ఈసారి ఈ భద్రా చలం నియోజకవర్గ గడ్డపై రెపరెప లాడించారు. రాజకీయ విశ్లేషకులను సైతం విస్మయానికి గురి చేస్తూ గులాబీ జెండాకు పట్టం కట్టారు. ఈ సారైన గెలిచిన పార్టీ అభ్యర్థి అధికారంలో ఉంటే నియోజకవర్గ ప్రజల సమస్యలు తీరుతాయని ఆశించారు. కానీ వీరి ఆశలు మొదటికే చేరాయి.

భద్రాచలం, ప్రభాతవార్త :



కట్లేరులో మునిగి ముగ్గురు గల్లంతు

సంఘటనపై ఆరా తీసిన డిప్యూటీ సీఎం

గాలింపు చేపట్టిన అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

ఎర్రుపాలెం మండలం మీనవోలు లో ఘటన

2వ పేజీలో...

## విషాదం నింపిన..

# చేపల వేట

ఎర్రుపాలెం జూలై 31 ప్రభాతవార్త

చేపల వేట కు వెళ్లిన ముగ్గురు వ్యక్తులు కళ్ళముందే నీట మునిగి గల్లంతైన సంఘటన గురువారం ఎర్రు పాలెం మండలం మీనవోలు గ్రామం సమీపంలోని కట్టలేరు నది వద్ద చోటు చేసుకుంది. మధిర రూరల్ సీఐ దొంగరి



2 లో..




2 లో..

## సమాచార హక్కు చట్టం ప్రజల

# ప్రాథమిక హక్కు

కొత్తగూడెం జులై 31ప్రభాతవార్త:

సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజల హక్కును కాపాడటానికి అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారితనంగా వారధిలా నిలువాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం ( ఆర్టిఐ ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ప్రధాన కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి, సహ కమిషనర్లు దేశాల భూపాల్, పి.వి. శ్రీనివాస్ రావు గురువారం జిల్లాకు విచ్చేశారు. జిల్లాకు విచ్చేసిన కమిషనర్లకు ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ పూల మొక్కలు

ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీ తనంగా అధికారులు ఉండాలి..

సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి

## ఉత్కంఠకు మరో మూడు నెలల గడువు

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న భద్రాచలం గడ్డపై మొదట ఎర్రజెండాకు ఆహ్వానం పలికినా ... మరలా కాంగ్రెస్ జెండాకు మద్దతు పలికారు. రెండవ సారి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థి స్థానికేతరుడు అయినా సమస్యల పరిష్కారమే శిరోధార్యంగా పట్టం కాటారు. కానీ యధామామూలుగా ఉండడంతో ఈ సారి గులాబీ జెండాకు ఎవ్వరూ ఊహించని పరిణామంలో విజయ బాహుటా ఎగుర వేశారు.

కానీ నియోజకవర్గ సమస్యలు ... ప్రజల అభిప్రాయాల దృష్ట్యా బీఆర్ఎస్ పార్టీ బీ-ఫామ్‌పై గెలిచిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు తన రాజకీయ గురువు అయిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. దీంతో కన్నెర్ర చేసిన బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ హై కోర్టును ఆశ్రయించగా విచారణ అనంతరం హై కోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం అసెంబ్లీ కార్యదర్శికు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి సభ్యత్వాన్ని రద్దు చేయాలని, నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోకపోతే సుమోటోగా తీసుకుంటామని గడువు విధించింది. దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే తరుపున సింగిల్‌బెంచ్ ధర్మాసనం తీర్పుకు సవాళ్ళు విసురుతూ డివిజన్ బెంచ్ ధర్మాసనం వద్ద కొందరు న్యాయవాదులు పిటీషన్ దాఖలు చేశారు. దీంతో వాద ప్రతివాదనలు విన్న డివిజన్ బెంచ్ ధర్మాసనం సింగిల్ బెంచ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును కొట్టి వేసింది. స్పీకర్ నిర్ణయమే తుది నిర్ణయమని, ఈ విషయంలో స్పీకర్‌కు ఎటువంటి సమయం కేటాయింపు లేదని, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం 10వ షెడ్యూల్ ప్రకారం అసెంబ్లీ సభ్యత్వ ఐదేళ్ళ గడువును దృష్టిలో పెట్టుకుని అసెంబ్లీ స్పీకర్ తుది నిర్ణయంపై ఆధార పడి ఉంటుందని స్పష్టం చేసింది.

ఈ విషయం జీర్ణించుకోలేని బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారించిన జస్టిస్ బీ.ఆర్.గవాయ్, జస్టిస్ ఆసస్టిన్ మసీహ్ ధర్మాసనం తాజాగా గురువారం తుది తీర్పును వెల్లడించింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల అనర్హత అంశంపై మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. దీంతో స్పందించిన స్పీకర్ త్వరలోనే న్యాయ నిపుణులతో చర్చిస్తానని, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు తాము గతంలోనే నోటీసులు ఇచ్చామని పేర్కొన్నారు.

### -స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఉప ఎన్నిక వేడి

దీంతో స్థానిక సంస్థలు సమీపిస్తున్న వేళ భద్రాచలం నియోజకవర్గంలో ఉప ఎన్నిక వేడి సంతరించుకుంది. ఇటీవల తాజా, మాజీ ఎమ్మెల్యేలపై జరిగిన బాహాబాహీ తెలిసిన సంగతే. ఇరు వర్గాల అనుచరులను చక్కదిద్దలేని అధిష్టానం .. స్థానిక సంస్థల్లో ఏ భరోసా మీదుగా ప్రజల్లోకి వెళతారనేది అంతుచిక్కని ప్రశ్నగా ఉండగా... ఇటువంటి సందిగ్ధ పరిస్థితుల్లో మరో మూడు నెలల్లో స్పీకర్ తీసుకునే నిర్ణయంపై ప్రస్తుత ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు భవితవ్యం బట్టబయలు కానుంది. ఒక వేళ శాసనసభ సభ్యత్వం రద్దు అయితే కాంగ్రెస్ పార్టీ డా.తెల్లం వెంకట్రావునే బరిలో నిలబెడుతుందా ..? వేరే వాళ్ళకు అవకాశం ఇస్తుందా ..? ఒక వేళ నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ గెలుపించుకోగలదా..? బీఆర్ఎస్ పార్టీ తరుపున ఏ అభ్యర్థిని నిలుచుంటారు ... స్థానికుడా ..? స్థానికేతరుడా ..? అనే ప్రశ్నలు నియోజకవర్గ ఓటర్లను వెంటాడుతున్నాయి. ఈ ప్రశ్నలకు సమాధానం స్పీకర్ నిర్ణయంపై ఆధారపడి ఉన్నాయి. చివరకు భద్రాచలం రాజకీయాలు ఏ గట్టు నుంచి ఏ ఒడ్డుకు చేరతాయో స్పీకర్ నిర్ణయం వెలువడే వరకు వేచి ఊడాల్సిందే.

## విషాదాన్ని నింపిన చేపల వేట

(మొదటి పేజీ తరువాయి..)

మధు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్రుపాలెం మండలం బంజర కండ్రిక గ్రామానికి చెందిన 9 మంది గురువారం మధ్యాహ్నం వ్యవసాయ పనులకు వెళ్లి వచ్చి కట్టలేరు నదిలో చేపల వేటకు వెళ్లారు. తరచుగా వెళ్లే వీరు చేపల వేటకు సంబంధించి ప్రయత్నం చేస్తున్న క్రమంలో బ్రిడ్జి ప్రాంతంలో లోతైన గుంటలో నీరు ఉన్న విషయాన్ని గుర్తించలేని ఇరువురు అక్కడ చేపలను వేటాడేందుకు వెళ్లి నీట మునిగారు. వీరు మునిగిపోతున్న స్థితిని గుర్తించి మిగిలిన వారు వారిని రక్షించే ప్రయత్నం చేసే క్రమంలో మరో వ్యక్తి కూడా మునిగిపోవడం జరిగినట్లు తెలిసింది. అయితే వేటకు వెళ్లిన ఎవరికి ఈత రాకపోవడం తో ఈ ప్రమాదంలో మునిగిపోయిన వారిని రక్షించే పరిస్థితి లేకుండా పోయినట్లు గల్లంతయినవారితో వెళ్లిన సహచరులు వెల్లడించడం గమనార్హం. మొత్తం తొమ్మిది మంది చేపల వేటకు వెళ్లినట్లుగా తెలియగా వీరిలో బాధావత్ రాజు (55) భూక్య కోటి (46) సాయి ముక్త (26) గల్లంతయినట్లు ప్రత్యక్షసాక్షుల కథనం. విషయాన్ని తెలుసుకున్న మధిర సీఐ డి మధు, తాసిల్దార్ ఉషా శారద, ఎస్సై రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని గల్లంతయిన వారిని వెతికించే చర్యలు చేపట్టారు. విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడం ద్వారా సంఘటన స్థలానికి ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం ను హుటాహుటిన సంఘటన జరిగిన ప్రాంతానికి పంపడంతో వారు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. రాత్రివేళ కావడంతో మృతదేహాలు వెతికేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. కాగా వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు చెందిన మృతులు చేపల వేటకు వెళ్లి గల్లంతు కావడంతో గ్రామంలో వారి కుటుంబాలలో విషాదం నెలకొంది. మృతుడు సాయి ముక్త కు ఇటీవలే వివాహం జరిగినట్లు తెలిసింది. సంఘటన జరిగిన కట్లేరు నది సమీపంలో మృతుల కుటుంబాలకు చెందిన వారి ఆర్తనాదాలు మిన్నంటాయి.



### డిప్యూటీ సీఎం ఆరా:

కట్లేరు నదిలో ముగ్గురు గల్లంతైన విషయాన్ని తెలుసుకున్న మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్కు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని సంఘటన స్థలానికి పంపి అవసరమైన చర్యలను చేపట్టారు. గ్రామానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయి తోపాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ బండారి నరసింహారావు తదితరులు అధికారులతో కలిసి గాలింపు చర్యలను పర్యవేక్షించారు. ఇది ఇలా ఉండగా, బంజర గ్రామంలో గల్లంతైన వారి కుటుంబాలను నాయకులు పరామర్శించారు.

# అటవీ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్**

**ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన**

*భూపాలపల్లి రూరల్, జూలై 31, ప్రభాతవార్త :*
భూపాలపల్లి మండలంలోని అటవీ గ్రామమైన ఆజంనగర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలోనీఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రికి వచ్చే రోజుల సంఖ్యతో పాటు, ఆసుపత్రి పరిసరాలు, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే సమావేశం నిర్వహించి ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఆస్పత్రి లో సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి ప్రాణాంతకమైన వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. జ్వరం ప్రబలిన ప్రాంతాలల్లో వైద్య క్యాంపు లు నిర్వహిస్తూ వ్యాధుల ను అరికట్టాలని తెలిపారు. ప్రబలిన వ్యాధులపై అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా వివిధ గ్రామాలలోని పాఠశాలలు, గురుకుల పాఠశాలలో విద్యార్థులను పరీక్షి ంచి ప్రతి విద్యార్థి ఆధార్ కార్డు నెంబర్ ఆధారంగా విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలను పరిశీలించి పాఠశాల ఆవరణ మొత్తం పరిశీలించారు. పాఠశాలలో బోధనా విధానాన్ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ఆవరణలోనే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు

(మొదటి పేజీ తరువాయి..)

ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం ప్రధాన కమిషనర్ బోరేటి అయోధ్య రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఐ డి ఓ సి కార్యాలయం ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిషనర్లు మొక్కలు నాటారు. జిల్లాలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన నేపథ్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం లో ఆర్.టి.ఐ యాక్ట్ అమలు చేయు విధివిధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్టనిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి మరియు ఇతర కమిషనర్లు పి.వి శ్రీనివాసరావు, దేశాల భూపాల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ మరియు వివిధ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అని అన్నారు. సమాచార హక్కు చట్టం 136 దేశాల్లో అమలు అవుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్టిఐ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది అన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు, సబ్ సెక్షన్ లపై పౌర సమాచార అధికారులు చదివి సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న 29 ప్రభుత్వ శాఖల్లో 15 శాఖల్లో ఎటువంటి కేసులు లేకపోవడం హర్షించదగ్గ విషయంగా ఆయన పేర్కొన్నారు. 136 దేశాల్లో ఆర్టిఐ యాక్ట్ అమల్లో ఉందన్నారు. ప్రపంచంలోనే భారతదేశం 8వ స్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో మొదటి స్థానానికి రావాలని అదేవిధంగా దేశంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబు గారితనం ఎంత అవసరమో పారదర్శకత కూడా అంతే అవసరమని ఆర్టిఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారీతనం మరియు పారదర్శకతకు సార్ధకత చేకూరుతుందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషనర్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషనర్ దగ్గర పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తుల ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రెండు నెలల్లో 30 శాఖల కేసులు పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలు సమాచారం కోసం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద సిటిజన్ షార్ట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సరైన కారణాలు చూపించకుండా ఆర్టిఐ యాక్ట్ ద్వారా చేసుకున్న దరఖాస్తులను తిరస్కరించకూడదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అధికారులందరూ బాధ్యతగా తీసుకొని త్వరితగతిన తగిన సమాచారం ప్రజలకు అందించాలన్నారు. సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించే విధంగా రాష్ట్రంలో 11 జిల్లాలు ఎంపిక చేసుకుని చట్టంలోని సెక్షన్ల పై పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీని ద్వారా ఆర్టిఐ కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చు అన్నారు. అధికారులందరూ ప్రజలకి తగిన సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో 17 శాఖల్లో వచ్చే మార్చి లోపు అన్ని కేసులు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు ఖచ్చితమైన సమాచారం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ... జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు మరియు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి పరిస్థితుల్లో నైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా పౌర సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టంపై ఉన్న సందేహాలను కమిషనర్లు నివృత్తి చేశారు. జిల్లాకు మొదటి సారిగా విచ్చేసిన సమాచార హక్కు కమిషనర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శాలువా మరియు మెమొంటోతో సత్కరించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్షి ్మ, ఆర్డీవోలు మధు, దామోదర్, అన్ని శాఖల పౌర సమాచార అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్‌ఓ సుధారాణి సేవలు అభినందనీయం

### అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.సైదులు

కామేపల్లి, జూలై 31 ప్రభాత వార్త:



సిహెచ్‌ఓ కె.సుధారాణి సేవలు అభినందనీయమని భద్రాచలం ఐటీడీఏ అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ బెజవాడ సైదులు,స్థానిక డాక్టర్లు నెల్లూరి చందన,శిరీష అన్నారు. సిహెచ్‌ఓ సుధారాణి ఉద్యోగ విరమణను పురస్కరించుకొని కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగిం చారు.సుధారాణి విశిష్ట సేవలు అందించి వృత్తికే వన్నె తెచ్చార ని అన్నారు. ఆమె సేవలను ప్రశంసిస్తూ శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.జ్ఞాపికను కూడా అందజేశారు. ఘనంగా నిర్వహించిన ఈ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో హెచ్ఈఓ వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం లు, పిహెచ్సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొని సుధారాణి సన్మానించి ఆమె సేవలను అభినందించ డం జరిగింది.

## అక్షర నిర్మాణ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాధ ఆశ్రమం

### సంస్థ అధ్యక్షులు మంచాల నాగరాజు ఆధ్వర్యంలో ఆశ్రమం కు భూమి పూజ

కామేపల్లి, జూలై 31 ప్రభాత వార్త:

అక్షర నిర్మాణ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో కామేపల్లి మండలం పాత లింగాల గ్రా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న అనాధాశ్రమం కు గురువారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆ సంస్థ అధ్యక్షులు మంచాల నాగరాజు సారథ్యంలో అనాధాశ్రమం కు భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ అక్షర నిర్మాణ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగిందన్నారు.సంస్థ స్థాపించిన 2002 నుండి సేవా కార్యక్రమాలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ మొదటి సంబరాలు 2014లో ఉత్తమ సేవా అవార్డు అందుకోవడం జరిగింది అన్నారు.అనాథలకు ఉచిత విద్య అందిస్తూ,నిరు పేదలకు సేవ చేస్తూ,యువత భవిత ద్వారా మోటివేషనల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సమాజములో ఇంకా అనేకమందికి సేవ చేయాలనే దృఢ సంకల్పంతో అక్షర నిర్మాణ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు,బా ల్యానికి శాంతారామం అనాథ ఆశ్రమం కొరకు ఎకరం స్థల భూమిని కొనుగోలు చేసి దాని లో భూమి పూజ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శిరీష,వేములపల్లి వెంకటేశ్వరరావు,గన్నవరపు నాగేశ్వరరావు,కర్నాటి రమాదే వి,ప్రతాపిని నరసింహారావు,సంస్థ ఆర్గనైజర్స్ విష్ణు, శాంతయ్య,లక్ష్మీనారాయణ, రమణయ్య,సత్యం, మన్మధరావు,చారి,జె లక్ష్మీనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు కామేశ్వరరావు ను ఆదర్శంగా తీసుకొని పని చేయాలి

### యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి

కామేపల్లి,జూలై 31 ప్రభాత వార్త :

కామేపల్లి మండలం ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో పనిచేస్తున్న ఉపాధ్యా యుడు కామేశ్వరరావు ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కామేశ్వర రావు పదవీ విరమణ అభినందన సభలో యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి పాల్గొని మాట్లాడు తూ కామేశ్వరరావు పాఠశాలకు విశిష్టమైన సేవలు అందించారని,వారిని ఆదర్శంగా తీసుకొని నేటి ఉపాధ్యాయులు పని చేయాలని కోరారు.ప్రభుత్వం వెంటనే ప్రమోషన్స్,బదిలీలు చేపట్టాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్స్,పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపా ధ్యాయులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





## "దండి"గా సన్మానం

### -సురేష్‌ను ఘనంగా సన్మానించిన మహిళలు

ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :

సిపిఐ జిల్లా కార్యదర్శిగా నూతన బాధ్యతలు స్వీకరించిన దండి సురేష్‌ను వరంగల్ క్రాస్ రోడ్ లోని అయోధ్య నగర్ 4వ వీధి, వెంకట సాయి సుధా నగర్ 5వ వీధి మహిళలు తమ కాలనీలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొకేలను అందజేసి శాలువాతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. అనంతరం దండి సురేష్ మాట్లాడుతూ... మహిళలు ఇంత పెద్ద ఎత్తున హాజరై తనపై చూపిన అభిమానానికి ధన్యుడినన్నారు. మున్ముందు కూడా మహిళా మణుల సహాయ సహకారాలు సిపిఐ పార్టీకి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యుడు దండి రంగారావు, ప్రముఖ లాయర్ కత్తి శివకుమారి, మహిళలు జ్వాలా, రచన, రత్న ,జయశ్రీ ,రజిని, రాధిక, ఉపేంద్ర లక్ష్మి, జూసెట్టి ఉమా, పిన్ని నాగమణి,ఆకుల జానకి ,విద్యావతి, నాగలక్ష్మి, స్వప్న, శిరీష రోజా ప్రశాంతి రామా విజయ, జానకి ,ఐరప్పన్ ,ఉమా, పిన్ని ,పద్మ, ఆకుల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఎంఈఓ

-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన స్పెషల్ ఆఫీసర్ వెంకట్

-వసతి గృహంలో పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం

కామేపల్లి,జూలై 31 ప్రభాత వార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ షెడ్యూల్ కులముల బాలల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల విద్యాధికారి,



స్పెషలాఫీసర్ జి.వెంకట్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా వసతి గృహ పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులు విద్యారంగంలో రాణించాలని కోరారు.వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.వసతి గృహంలోని వంటగదిని,స్టోర్ రూమ్ ను పరిశీలించగా అవి పరిశుభ్రంగా ఉండటం పట్ల సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు వినియోగించుకుని విద్యాభివృద్ధిలో ముందు ఉండాలని సూచించడం జరిగింది.వండిన వంటలను పరిశీలించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి జంగం వేణు,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో మహిళ మృతి

కారేపల్లి జులై 31 ప్రభాతవార్త:

విద్యుద్ఘాతంతో మహిళ మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం విశ్వనాథపల్లిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వనాథపల్లికి చెందిన బొగ్గారపు సరస్వతి(53) ఇంటి రేకుల పందిరిలో కట్టిన జీ వైరు దండెంపై ఆరవేసిన దుస్తులను తీస్తుండగా జీ వైరుకు విద్యుత్ ప్రసరించి విద్యుద్ఘాతంకు గురైంది. షాకు తగిలిన వెంటనే దుస్తులను గట్టిగా లాగటంతో జీవైరు ఆవైరు మెడకు చుట్టుకుని తప్పించుకోలేక కుప్పకూలింది. దీనిని గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే విద్యుత్ ప్రసరణ ను నిలిపి వేసి చూడగా అప్పటికే సరస్వతి మృతి చెందింది. మృతురాలికి భర్త బొగ్గారపు కిషన్ రావు, కుమారుడు ఉన్నారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై31,ప్రభాతవార్త:

రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని నర్సింహా ఫెర్టిలైజర్స్, మణికంఠ ఏజెన్సీస్, ఆగ్రోస్ రైతుసేవాకేంద్రం (జామండ్లపల్లి) లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలను,



## నేరాలు-దారుణాలు

## గ్రామస్తుల చేతుల్లో 15 అడుగుల పెద్ద కొండచిలువ మృతి

నేలకొండపల్లి, జూలై 31 (ప్రభాతవార్త):

నేలకొండపల్లి గ్రామంలోని కట్టలమ్మ చెరువు వద్ద గురువారం 15 అడుగుల పెద్ద కొండచిలువ కనిపించడంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురైనారు. దీంతో కొందరు ధైర్యం చేసి సదరు కొండచిలువను కర్రలతో కొట్టి చంపేశారు. మృతి చెందిన పెద్ద కొండచిలువను చూసేందుకు గ్రామస్తులు ఉత్సాహం తరలివచ్చారు.

## ఫారెస్ట్ రేంజర్ రమేష్ సస్పెండ్

అశ్వాపురం(ప్రభాత వార్త )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఫారెస్ట్ డివిజన్ కు చెందిన అశ్వాపురం ఫారెస్ట్ రేంజర్ గా విధులు నిర్వర్తిస్తున్న యస్ రమేష్ ను పీసీసీఎఫ్ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది.వీరిపై అటవీ భూముల ఆక్రమణలు, అక్రమ లావాదేవీలు,ఆక్రమణ దారులకు అండగా, అక్రమార్కులకు అనుకూలంగా ఉంటున్నారన్న సమాచారం మేరకు, అభియోగాలు నిరూపణ అయ్యేంతవరకు తాత్కాలిక సస్పెన్షన్ ను విధించారు.కాగా ఈ అక్రమ లావాదేవీలలో ఒక విలేకరి పేరు కూడా వినిపిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

## పేకాట స్థావరంపై దాడి

### - రూ.56వేల నగదు, 4వాహనాలు స్వాధీనం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 :

మణుగూరు మండల పరిధిలోని ముత్యాలమ్మనగర్ ప్రాంతంలో మణుగూరు పోలీసులు పేకాటస్థావరంపై గురువారం సాయంత్రం దాడిచేశారు. మణుగూరు ఎస్‌హెచ్‌వో పాటి నాగబాబు తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు పేకాటస్థావరంపై దాడి చేసి రూ.56వేల నగదు, 10సెల్‌ఫోన్లు, 4 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఒకప్రకటనలో తెలిపారు. ఈ దాడిలో 10మంది పేకాటరాయుళ్లపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈదాడిలో ఎస్సై రంజిత్‌తో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

## పేదవాడి ఇంటికలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

వైరా జూలై 31 ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డు లో ఇందిరమ్మ ఇంటి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదవాడు ఇంటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి నాగేశ్వరరావు,టెలికాం డైరెక్టర్ మచ్చ రామారావు, రేచర్ల సత్యం ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్, రేచర్ల నాగేశ్వరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు రేచర్ల వెంకటేష్, నాళ్ల రమేష్ ,కిరణ్ నరసింహారావు ,మరియు 12వ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఆకాంక్ష మేళాలో రైతులకు అవగాహన

**- సమావేశంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటరావు**





*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఉన్న రైతు వేదిక వద్ద ఆకాంక్ష మేల ద్వారా రైతులకు అవగాహన సదస్సు గురువారం జరిగింది సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం శాసనసభ్యుడు డాక్టరు పెళ్ళాం వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన విధంగా రైతులందరూ పంటలు వేసుకోవాలని తద్వారా నష్ట నివారణ చర్యలు చేపట్టి లాభసాటి వ్యవసాయం చేయాలని ఆయన అన్నారు అధికారుల సూచనలను రైతులందరూ పాటించాలన్నారు కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ భద్రాచలం భద్రాచలం ఏ డి ఏ బి సుధాకర్ కొత్తగూడెం కెవికె సైంటిస్ట్ శరత్ చంద్ర దుమ్ముగూడెం ఏవో నవీన్ కుమార్ పిఏ సిఎస్ చైర్మన్ ఎల్లారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజీ గ్రౌండ్ ఎదురుగా ఏర్పాటుచేసిన షెడ్డు నిర్మాణం తొలగించాలి

**- సెప్టిక్ ట్యాంక్ ను కబ్జా చేశారని ఈవో కి విన్నవించిన నాయకులు**

**- సమస్యను పరిష్కరిస్తానని తెలియజేసిన గ్రామపంచాయతీ ఈవో**

**- ఈవో దృష్టికి తీసుకెళ్లిన ఆటో యూనియన్ జేఏసీ వివిధ సంఘాల పార్టీలు**



*భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్ ఎదురుగా గ్రామపంచాయతీ భద్రాచలం వారు టాయిలెట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు దాన్ని పక్కనే సెప్టిక్ ట్యాంక్ పైన కొంత మంది కబ్జా చేసి షెడ్ నిర్మాణం చేసి వ్యాపారం చేస్తున్నారని పలు ప్రజా సంఘాల పార్టీల నాయకులు ఆటో యూనియన్ జెఏసి నాయకులు ఈవో దృష్టికి తీసుకెళ్లారు గత 30 సంవత్సరాలకు పైచిలుకు ఆటో స్టాండ్ నిర్మాణం ఉందని ఆ ఆటో అడ్డాని నమ్ముకొని వందల మంది కార్మికులు జీవనం కొనసాగిస్తున్నారని దాని పక్కనే ఈమధ్య కాలంలో గ్రామపంచాయతీ వారు టాయిలెట్స్ రూములు ఏర్పాటు చేశారని దాని పక్కన సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం ఉన్న దానిపైన కొంతమంది కబ్జాదారులు ఆర్థికంగా స్థిరపడిన వాళ్లు రేకుల షెడ్డు ఏర్పాటు చేసి ఫ్రూట్స్ వగైరా వ్యాపారం చేస్తున్నారని ఈవో దృష్టికి తీసుకెళ్లారు అంతేకాకుండా టాయిలెట్స్ పక్కనే ఫ్రూట్స్ అమ్మడం వలన ఈగలు దోమలు ఆ పండ్ల పైన వాడుతున్నాయని ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని వారు ఈవో దృష్టికి తీసుకెళ్లారు ప్రజలు అక్కడ ఆగి ఆటో ఎక్కే పరిస్థితి ఉందని వాళ్లని కూడా ఎక్కనియ్యకుండా చేస్తున్నారని తక్షణమే ప్రభుత్వ భూమి ఫుట్ పాత్ సెప్టిక్ ట్యాంక్ ను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని తొలగించాలని వారు గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసుని కోరారు గ్రామపంచాయతీ ఈవో స్పందించి పరిశీలించి సెప్టిక్ ట్యాంక్ నిర్మాణాన్ని తీసే విధంగా చర్యలు చేపడతానని వారికి హామీ ఇచ్చారు ఈ మెమోరాండం ఇచ్చిన వారిలో ఆటో యూనియన్ జేఏసీ ప్రెసిడెంట్ శంకర్ వివిధ ప్రజా కుల పార్టీ నాయకులు పూనెం కృష్ణ దొర మునిగేళ్ల శివ ప్రసాద్ శెట్టి రాజారత్నం పూ నెం ప్రదీప్ సాధన పల్లి సతీష్ పెళ్ళాం నరేష్ ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా పోలీసుల తనిఖీలు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ రోహిత్రాజ్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్కుమార్సింగ్ ఆదేశాల మేరకు పట్టణ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో ఎస్సైలు సతీష్, శ్యామ్ ప్రసాద్లు పట్టణ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. వాహనాలను ఆపి ప్రయాణికులను వాహనదారుల వెంట ఉన్న ధృవపత్రాలను అనుమానితులను క్షుణ్ణంగా ఆరా తీశారు. రాత్రి సమయంలో ప్రధాన కూడళ్ల పహారకాస్తు అటుగా వచ్చే వారిని వివరాలు అడిగి తెలుసుకొని పంపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# వలస బంజారాలను, లంబాడీలను తక్షణమే ఎస్టీ హోదా రద్దు చేయాలి

**- తెల్లంను విమర్శించే అర్హత మీకు లేదు**

**- బూర్గంపహాడ్ మండల ఆదివాసి జేఏసీ**

*బూర్గంపహాడ్, జూలై 31, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో వలస బంజారాలను, లంబాడీలను తక్షణమే ఎస్టీ హోదా రద్దు చేయాలని బూర్గంపహాడ్ మండల ఆదివాసి జేఏసీ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బూర్గంపహాడ్ మండలం ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సేవాలాల్ సంఘంపై విరుచుకుపడ్డారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావ్ను విమర్శించే అర్హత మీకు లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని లంబాడి, సుగాలి, బంజారా వర్గాలకు ఇవ్వబడిన షెడ్యూల్డ్ తెగ(ఎస్టీ) హోదాపై తెల్లం వెంకట్రవు సుప్రీంకోర్టును ఆశ్రయించారని, వార్తపై స్పందించిన లంబాడీలు, సేవాలాల్ సేన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సీతక్కకు మంత్రి పదవి ఇవ్వడం ఓర్చుకోలేని లంబాడీల వారి అక్కసు ను వెళ్లగక్కుతూ లంబాడా సేవాలాల్ సేన నాయక్ ప్రెస్ మీట్ పెట్టి విమర్శించడం సమంజసం కాదని, తాను ఉన్న ఆదివాసీ తెగలకు అన్యాయం జరుగుతుందని ఒక ఆదివాసీ బిడ్డగా ప్రజాప్రతినిధిగా ఆదివాసీల తరువున, ఆధార్ సొసైటీ సభ్యులు భాగస్వామ్యులుగా సుప్రీం కోర్టును ఆశ్రయించారన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చిన పద్ధతి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 నిబంధనలకు స్పష్టంగా ఉల్లంఘించడమేనని వారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ లేకపోతే మీకు ఎస్టీ హోదా వచ్చేది కాదని గుర్తు చేశారు. 1976లో భారతదేశం మొత్తం అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు మీరు పార్లమెంట్లో కేవలం ఒకే ఒక రోజులో లాభం చేసి దొడ్డిదారిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342కు విరుద్ధంగా ఎస్టీ హోదా పొందారని, మీ నాయకులు అమర్ సింగ్, తిలావత్ రవీందర్ నాయక్ దేశ పార్లమెంట్ ను ఆనాటి రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి అక్రమంగా రిజర్వేషన్లను పొందారని ఆరోపించారు. లంబాడీలను 1976 లో గిరిజనుల జాబితాలో చేర్చిన పద్ధతి గానీ, బంజారాలు తెలంగాణ ప్రాంతంలో నివసిస్తున్నారనే జనాభా లెక్కలు ఆధారాలు లేక పోయినా 2003 గిరిజనుల జాబితాలో చేర్చిన పద్ధతి భారత రాయంగ అధికరణ 342 ప్రకారం లేదని అభియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి వాస్తవాలు తెలియజేయాలని ఆదివాసీలుగా కోరుతున్నామన్నారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావుకు ఆదివాసీ సమాజం అంత పూర్తిస్థాయిలో మద్దతుగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.







# తీర్థ యాత్రలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు..

**- దుమ్ముగూడెంలో ప్రచారం నిర్వహించిన ఆర్టీసీ అధికారులు..**

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



భద్రాచలం ఆర్టీసీ డిపో నుండి ప్రతి గురువారం తీర్థయాత్రలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు భద్రాచలం ఆర్టీసీ అధికారులు గురువారం దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు డిపో మేనేజర్ తిరుపతి ఆదేశాల మేరకు స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో లక్ష్మీనగరంలోని పలు సెంటర్లలో దుకాణాలవద్ద ప్రచారం నిర్వహించారు ప్రతి గురువారం భద్రాచలం డిపో నుండి అన్నవరం ద్రాక్షారామం ద్వారకాతిరుమల యాదగిరిగుట్ట స్వర్ణ గిరి చింతల్ చిన్న జీయర్ స్వామిఆశ్రమం కొండగట్టు వాడపల్లి తదితర తీర్థయాత్రలకు బస్సు సౌకర్యం ఉన్నట్లు ఆయన ప్రజలకు తెలిపారు అలాగే 30 నుండి 40 మంది యాత్రికులు తాము కోరుకునే తీర్థయాత్రలకు వెళ్లాలంటే ఆర్టీసీ అధికారులను సంప్రదిస్తే బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాచలం బస్ స్టేషన్ అసిస్టెంట్ మేనేజర్ రామయ్య లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కళాకారుడు పిలక నాగేందర్ రెడ్డి పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం మండల పరిధిలోని కె రేగుబల్లి గ్రామ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు కె రేగుబల్లి గ్రామానికి చెందిన కోర్సా రామకృష్ణ పొలం పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మారుతి సుజుకి కారు ఢీ కొట్టింది దీంతో రామకృష్ణకు తలకు చేతులకు తీవ్ర గాయాలు అవ్వగా చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించారు రామకృష్ణ చికిత్స పొందుతూ మృతి చెందాడు జరిగిన సంఘటనపై మృతుడి కుమారుడు శ్రీరామ్ దుమ్ముగూడెం పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యూరియా కొరతను నివారించాలి

**- తాలిపేరు ఆయకట్టు చివర భూములకు నీరు అందించాలి**

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



దుమ్ముగూడెం మండలంలోని రైతాంగానికి యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నరసాపురం గ్రామంలో జరిగిన రైతు మేళాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పలువురు వ్యవసాయ శాఖ అధికారులకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలమంచి వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఈ వినతి పత్రాన్ని సమర్పిస్తూ రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతను పరిష్కరించాలని తాలిపేరు ద్వారా ఆయకట్టు చివర భూములకు నీరు అందించాలని తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు సకాలంలో రైతులను ఆదుకోకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో పలువురు తెలంగాణ రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు తక్షణమే అమలు చేయాలి

**- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం డిమాండ్**



రుద్రంపూర్ జులై 31 ప్రభాతవార్త:

రుద్రంపూర్ సిఎస్‌పిలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నర్సింగరావు పిట్ సెక్రెటరీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి మరియు వేజ్ బోర్డు సభ్యులు పి. మాధవ నాయక్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు టీఎస్. పవన్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. మాధవ నాయక్ మాట్లాడుతూ - సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ యూనియన్‌లో నూతనంగా చేరిన రాజేష్ మరియు గుమ్మడి కృష్ణమూర్తి , సింగరేణిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్/కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో అమలులో ఉన్న హైపవర్ కమిటీ వేతనాలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతే కాకుండా ప్రస్తుతం కోల్ ఇండియాలో:.. అన్‌స్కిల్డ్ కార్మికుడికి రూ.1285, సెమిస్కిల్డ్‌కు రూ.1317, స్కిల్డ్ కార్మికుడికి రూ.1383 చొప్పున రోజువారీ వేతనాలు చెల్లిస్తుండగా, తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం రూ.480 మాత్రమే చెల్లించడమన్నది గంభీరమైన శ్రమదోపిడీని సూచిస్తోందని విమర్శించారు. గత 12 ఏళ్లుగా కనీస వేతనాల చట్టానికి సవరణ జరగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందని, ఇది 1975 నాటికి పరిశ్రమల జాతీయీకరణకు ముందు జరిగిన శ్రమదోపిడీని తలపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంట్రాక్ట్ కార్మికులు కూడా సంస్థ ఉత్పత్తి మరియు లాభాలలో ప్రధాన పాత్ర పోషిస్తున్నందున,వార్షిక బోనస్,కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు,వార్షిక సెలవులు,గ్రాచ్యుటీ,ఇతర సామాజిక భద్రతల విధానాలు అందించాల్సిన అవసరం ఉందని స్పష్టంగా డిమాండ్ చేశారు. అదే విధంగా, సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను మరమ్మతులు చేసి, అవి ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి , ఉట్ల గణేష్, సంగం చంద్ర, రాజమోళి, అలీ ప్రకాష్, శ్యామ్లాల్, ఇనపనూరి నాగేశ్వరరావు, రాకేష్, సింగారి శ్రీనివాస్, వీరవసంత్, కొండేటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులు వ్యవసాయం చేసి లాభాలు పొందాలి

చుంచుపల్లి జులై 31 ప్రభాతవార్త :





రైతులు మునగ, ఆయిల్ ఫామ్, పత్తిలో అంతర పంటగా మునగ మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసి అధిక లాభాలు పొందాలని, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. చుంచుపల్లి మండలం పరిధిలోని ప్రశాంతి నగర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన సంపూర్ణత అభియాన్ సమరోహ ఆకాంక్ష మేల కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఏ డి ఏ యు.నరసింహారావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశం లో కొత్వాల మాట్లాడుతూ రైతులందరూ నేరుగా వెదజల్లే వరి విధానాన్ని అవలంబించాలని నానో యూరియా వాడాలన్నారు. రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టే విధానాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబురావు, కొత్తగూడెం సొసైటీ ఛైర్మన్ మండే వీర హనుమంతరావు, ఆత్మ డిపిడి సరిత, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త భరత్, ఏడిఏ యు.నరసింహారావు, డివిజన్‌కు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు శంభో శంకర్, రాకేష్, రాజేశ్వరి, కరుణ, నర్మదా, దీపక్ ఆనంద్, పాల్వంచ, జూలూరుపాడు సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి చుంచుపల్లి, కొత్తగూడెం మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాటుపై సమీక్ష నిర్మించిన జి.ఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్

కొత్తగూడెం జులై 31 ప్రభాతవార్త:



సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యం లో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు నిర్వహించ తలపెట్టిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ వేడుకలు జరుపుకొనుటకు కావలసిన ఏర్పాట్లు చేయు విషయమై జిఎం(పర్సనల్), వెల్ఫేర్ సిఎస్ఆర్ సి జి.వి.కిరణ్ కుమార్ గురువారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్), వెల్ఫేర్ సిఎస్ఆర్ ఛాంబర్ నందు కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ, సివిల్, ఈ ఎం, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులతో చర్చించారు.

జిఎం(పర్సనల్), వెల్ఫేర్ సిఎస్ఆర్ సి జి.వి.కిరణ్ కుమార్ 79వ స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ వేడుకలు జరుపుకొనుటకు కావలసిన ఏర్పాట్లును చేయాలని సంబంధిత కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ, సివిల్, ఈ ఎం, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులను ఆదేశించారు. సింగరేణి పాఠశాలల మరియు కళాశాలల విద్యార్థులు, సింగరేణీయులు మరియు వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేసి, తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అదే విధముగా హెడ్ ఆఫీస్ ను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అందుకు అవసరమయిన అన్ని ఏర్పాట్లను చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్), వెల్ఫేర్ ఆర్ సి జి.వి.కిరణ్ కుమార్ పాటు, జిఎం (ఈ ఎం) ఎం. రామనాథం, ఏజిఎం(ఈ ఎం) పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, కే.అజయ్ కుమార్, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, ఏసిఎంఓ ఎం.ఉషా, డిజిఎం (ఎఫ్ ఏ) దామోదర్, ఎస్ ఈ (ఈ ఎం) రామ శేషయ్య, డివై.పిఎం లు కే.సునీల్ కుమార్, కే.శివ కుమార్, జి.కే.కిరణ్ కుమార్, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, ఎస్ఈ(సివిల్) పి.రాజేంద్ర ప్రసాద్, మేనేజర్ (ఫారెస్ట్రి) ఆర్‌బి డేవిడ్ అభిలాష్, ఏఈ(సివిల్) బి.క్రాంతి, జూనియర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ డి.నారాయణ రెడ్డి, వెల్ఫేర్ పిఏ వర ప్రసాద్, ఇతర పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

# శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో తులసీదాస్ జయంతి

ములకలపల్లి, జూలై 31 ప్రభాతవార్త :



ములకలపల్లి మండల కేంద్రంలో కొలువైన శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో తులసీదాస్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణం, రామకోటి పుస్తకాలను బంజర వాస్తవ్యులు నర్సింహారావు భక్తులకు వితరణగా అందజేశారు. తొలుత అర్చకులు సురేష్ శర్మ, కృష్ణమోహన్ లు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు శెనగపాటి రవి, మహిళా అధ్యక్షురాలు పుల్లూరు జయశ్రీ, హనుమాన్ చాలీసా బృందం, ఆలయ కమిటీ సభ్యులు పసుపులేటి గణపతి, మిరియాల అవినాష్, ముక్కెర వెంకన్న, భక్తులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# అంకితభావంతో పనిచేయాలి ఆశా కార్మికులకు సూచించిన డీఎం అండ్ హెచ్ఓ

కొత్తగూడెం జులై 31 ప్రభాతవార్త:



అంకిత భావంతో ఆశ వర్కర్లు పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం జరిగిన సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. జయలక్ష్మి అన్నారు. తమ తమ ప్రాంతాలలోని అన్ని ఆశా కార్మికులు అంకితభావంతో పనిచేయడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. దోమల పెంపకాన్ని నివారించడానికి మరియు వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడానికి ప్రతిరోజూ ఇంటింటికి జ్వర సర్వేలు నిర్వహించాలని మరియు లార్వా నిరోధక చర్యలను చురుకుగా అమలు చేయాలని ఆమె వారికి సూచించారు.ఇంకా, ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ స్థాయిలో చదువును ఆపివేసిన తిలీబీతి కార్మికులను ఓపెన్ స్కూల్స్ ద్వారా తమ విద్యను కొనసాగించమని డాక్టర్ జయలక్ష్మి ప్రోత్సహించారు. విద్యా పురోగతి సమాజానికి మరింత సమర్థవంతంగా సేవ చేయడానికి వారికి శక్తినిస్తుందని ఆమె చెప్పారు.

# పదవీ విరమణ ఏఎస్సై బీల్యాను ఘనంగా సత్కరించిన జిల్లా అడిషనల్ ఎస్పీ

కొత్తగూడెం జులై 31ప్రభాతవార్త:

పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి గురువారం పదవీ విరమణ పొందిన ఏఎస్సై వాంకుడోత్ బీల్యాని రోజు అడిషనల్ ఎస్పీ నరేందర్ ఓఎస్డి కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.36 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం బోడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ ఏఎస్సై బీల్యా గారు ఈ రోజు పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఏఎస్సై ను ఓఎస్డి గారు శాలువాతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం పోలీస్ శాఖలో ఆయన అనుభవాలను ఓఎస్డి గారితో పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఎస్పీ గారి దృష్టికి తీసుకురావాలని సూచించారు.తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం,యోగా,ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన ఏఎస్సై బీల్యా గారికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఆర్ఐ ఆపరేషన్స్ రవి మరియు జిల్లా పోలీస్ అధికారుల సంఘం ఉపాధ్యక్షులు ఏసోబు,సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## నాయకులు లింగన్న ఆశయాలను సాధించాలి

**- సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఉమర్**




ములకలపల్లి, జులై 31 ప్రభాతవార్త : మండలంలోని గుట్టగూడెం గ్రామానికి చెందిన సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు లింగన్న ఆశయాలను ప్రతిఒక్కరూ సాధించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ కె.ఉమర్ అన్నారు. గురువారం లింగన్న 6వ వర్ధంతిని గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం, ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతున్న లింగన్నను పోలీసులు పట్టుకుని కాల్చి చంపి బూటకపు ఎన్కౌంటర్ కథలల్లారని, లింగన్న నిత్యం ప్రజల పక్షాన పనిచేస్తూ పోడు భూముల రక్షణ, ఆదివాసీల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారని గుర్తుచేశారు. లింగన్న ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ పోరాటంలో ముందుకు సాగాలని, ఎన్డీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వంకా సురేష్, దొబ్బా వెంకటేశ్వర్లు, మడి చంద్రం, బత్తుల నాగరాజ్, వెంకటేశ్వర్లు, సున్నం జయకుమార్, కొర్రి వీరాస్వామి, మడివి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలో పాల్వంచకు సముచిత స్థానం

**- పాల్వంచ ఆవిష్కృత సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదం**

**- ప్రజాసమస్యల పరిష్కారంకే ప్రణాళిక రూపకల్పన**

**- స్థానిక సమరంలో సత్తాచాటుతాం**

**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**




పాల్వంచ టౌన్ జులై 31 ప్రభాతవార్త: అశ్వారావుపేట కేంద్రంగా జరిగిన జులై 26,27 తేదీలలో సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలు ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా కమిటీలో పాల్వంచకు సముచిత స్థానం దక్కినట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం తెలిపారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా పాల్వంచ నుండి జిల్లా కార్యవర్గ సభ్యులుగా ముత్యాల విశ్వనాథం, ఉప్పుశెట్టి రాహుల్, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, కౌన్సిల్ సభ్యులుగా బండి నాగేశ్వరరావు, గుండాల నాగరాజు, డీ సుధాకర్, వీ పద్మజ, వరక అజీత్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, నిమ్మల రాంబాబు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ మహాసభలలో పాల్వంచ కేంద్రంగా కేటీపీఎస్ లో 800 మెగావాట్ల నూతన స్టేజీలను ఏర్పాటు చెయ్యాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఎరువుల కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని, పాల్వంచ మున్సిపాలిటీకి కార్పొరేషన్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని, కాలుష్య ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పట్టణ ప్రాంతంలో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తింపచేయాలని, స్పాంజ్ ఐరన్ కర్మాగారాన్ని ఉత్పత్తిలోకి తీసుకురావాలని, పాల్వంచ కేంద్రంగా ఆటోనగర్ ఏర్పాటు చేయాలని తదితర 49 తీర్మానాలు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. మహాసభల స్ఫూర్తితో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూనే రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని తెలిపారు. పాల్వంచ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకొని వెళ్ళి శాశ్వత పరిష్కారం చూపించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బండి నాగేశ్వరరావు, గుండాల నాగరాజు, డీ సుధాకర్, వీ పద్మజ, వరక అజీత్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, నిమ్మల రాంబాబు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## స్థిరమైన ఉపాధి అవకాశాలు




రుద్రంపూర్ జులై 31 ప్రభాతవార్త: మహిళకు ఉపాధి అవకాశాలు అందించడంలో జీఎం శాలెం రాజు కృషి ఎంతో ఉందని మహిళలు కొనియాడారు . అందులో భాగంగా మహిళలకు తేనెటీగల పెంపకంలో శిక్షణ ఇచ్చి వాళ్ళని సొంత రైతులుగా చేశారు, తేనెటీగల పెంపకం శిక్షణ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలిచింది, సిఎస్ఆర్ కార్యక్రమం కింద మనకో, కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా 100 మంది మహిళలకు శిక్షణ విజయవంతంగా పూర్తి చేశారు దీనివల్ల చుట్టుపక్కల మహిళలకు, అధిక ఆదాయం లభిస్తుంది మహిళలందరూ జీఎం శాలెం రాజు సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భూమి లేని మహిళలకు తేనెటీగల పెంపకం ద్వారా రైతులను చేశారు అని మహిళలంతా గర్వపడ్డారు, ఈ కార్యక్రమంలో మహిళలు ప్రత్యేకంగా జీఎం ను మరియు డివైజీయం రామ్మోహన్‌కి ప్రత్యేక అభినందనలు తెలియచేసారు, జీఎం శాలెం రాజు ఈ వినూత్న కార్యక్రమాన్ని అందరికీ చేరేలా సింఎండి చేతుల మీదుగా, మహిళలందరికీ బాక్సులు అందజేశారు ఈ కార్యక్రమం కొత్తగూడెం ఏరియాలో ప్రారంభించి మిగతా కోల్ బెల్ట్ అంతట విస్తరించాలని జీఎం శాలెం రాజు మరియు, డివైజీ రామ్మోహన్, ఎంతో కృషి చేస్తున్నారు ఇంకా సింగరేణి తరపున మహిళలందరికీ ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందుగా, తెలియపరచాలని ఈ కార్యక్రమంలో, ప్రత్యేకంగా డివైజీయం రామ్మోహన్ కృషి ఎంతగానో ఉందని మహిళలందరూ కొనియాడారు.

# సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి




స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయంలో అవకతవకలు జరిగితే చూస్తూ ఊరుకోమని స్థానిక యువకుల్ని ఏకం చేసి పోరాటం చేస్తామని

కొత్తగూడెం టౌన్ జులై 31 ప్రభాతవార్త: సింగరేణి ఓసీలో త్వరలోనే ప్రారంభం కానున్న ఓబీ పనులలో స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు డిమాండ్ చేశారు .సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సి ఎస్ ఆర్ పాలసీ కింద నిబంధనల ప్రకారం కంపెనీ చట్టం ప్రకారం 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చే విధంగా అవకాశాలున్నప్పటికీ మధ్య దళారులతో సొదా కంపెనీ వారు గమనించి జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని సొదా కంపెనీని డిమాండ్ చేశారు. ఓసి పనుల్లో శ్రమకు తగ్గ ఫలితం ఇచ్చే విధంగా వేతనాలు పెంచి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి పనులు జరుగుతున్న క్రమంలో బాంబ్ బ్లాస్టింగ్ చేస్తున్నప్పుడు స్థానికంగా ఉన్న ఇల్లు పగుళ్ళు వచ్చి ఇంట్లో నివాసం ఉంటున్న ప్రజలపై పెచ్చులు పడి ప్రమాదం వాటిల్లుతున్నాయన్నారు. వాటన్నిటికీ మరమ్మతులు చేపించి, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి అట్టి గ్రామాలను అభివృద్ధి చేయాలని మధు డిమాండ్ చేశారు .



ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ సిఐటి నాయకులు ప్రమోద్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## పాల్వంచ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల అస్వస్థతపై సమగ్ర విచారణ చేపట్టాలి

**- కలుషిత నీరు, ఆహారం తిని అస్వస్థకు గురైన 30 మంది విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి**

**- అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి వరక అజిత్**

పాల్వంచ(రూరల్) జులై 31 ప్రభాతవార్త :



పాల్వంచ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల అస్వస్థత కారణాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలనీ అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు... కలుషిత నీరు త్రాగి, కలుషిత ఆహారం తిని 30 మంది విద్యార్థులు అస్వస్థకు గురైన విషయం తెలుసుకొని ఏఐఎస్ఎఫ్ బృందం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను గురువారం సందర్శించి విద్యార్థులను, అధ్యాపకుడను, వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ ప్రభుత్వ పర్యవేక్షణ లోపానికి నిదర్శనమే విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటనని విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ చేపట్టి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం నుండి రక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలపై దృష్టి సారించి పర్యవేక్షించాలని లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన, రాజ్ కమల్, శ్రీకాంత్, మహేష్, రవి, వెంకటేష్, సునీల్, యోగి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



అన్నపురెడ్డిపల్లి,జులై 31(ప్రభాతవార్త): అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల(పురుషులు)డిగ్రీ కళాశాల్లో అతిథి అధ్యాపక ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలని.ప్రిన్సిపాల్ ఎస్కే బురాన్ కోరారు.మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల కళాశాలల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి సిహెచ్ రాంబాబు ఆదేశాలతో అతిథి అధ్యాపక ఉద్యోగాలకు గురువారం ప్రకటన చేశారు.జువాలజీ,కెమిస్ట్రీ,కామర్స్ సబ్జెక్టులల్లో విద్యాబోధనకు అధ్యాపక ఖాళీలు ఉన్నాయని.ప్రిన్సిపాల్ బూరాన్ తెలిపారు.పోస్ట్ గ్రాడ్యుయేట్లో సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు కళాశాల్లో ఆగస్టు 7వ తేదీన నిర్వహించే డెమో,ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.రాష్ట్ర అర్హత పరీక్ష(స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్),జాతీయ అర్హత పరీక్ష(నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్)పాసైన అభ్యర్థులకు.డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పీహెచ్డీ)తో బోధన అనుభవం గల అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.నిరుద్యోగులు బయోడేటా ఫొటో పాటు ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్స్,జిరాక్స్ కాపీలతో రావాలని.సందేహాలకు మొబైల్ నెంబర్లు 9059490623, 9392540836 లలో సంప్రదించాలన్నారు.

# పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి: మడుపల్లి

బోనకల్, ప్రభాతవార్త :



రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ గ్రామ కమిటీలకు ఉన్న చట్ట భద్రత ఏమిటని. వారు లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారని. భవిష్యత్తులోను ఇదే పద్ధతి కొనసాగితే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కార్యక్రమాలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. గురువారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లుకు అర్హులైన వారితో బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బోర్ల కలలోనే ఖమ్మం బస్టాండ్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీతో వెళ్లి రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా అధికారులే లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లకు అర్హుల ఇతర పార్టీలలో ఉంటే వారు అర్హులు కాదా అని ప్రశ్నించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని. ఇదెక్కడి ప్రజాస్వామ్య అంటూఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు. వితంతువులకి . వికలాంగులకు. ఒంటరి మహిళలకు. రాజకీయాల పేరుతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. పెద్ద పెద్ద ఇల్లు ఉన్నవారికి. పొలాలు. ట్రాక్టర్లు. కార్లు. నీరమ్మ ఇల్లు ఇస్తారని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మద్దెల రమాదేవి స్పందిస్తూ ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. అర్హులైన వారందరికీ ఇల్లువచ్చే విధంగా కృషి చేస్తా మన్నారు. మంజూరు వారా మంజూరు ఆయన వారిలోఅర్హత లేకపోతే విచారణ జరిపి తొలగిస్తామన్నారు. తాసిల్దార్ హామీతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలార్ సురేష్. జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు. పాపినీరు రామ నర్సయ్య. చింతలచెరువు కోటేశ్వరరావు. బంధం శ్రీను. బాబు. తెల్లాకుల శ్రీనివాసరావు. గుగులోతు నరేష్. వివిధ గ్రామాలకు చెందిన సిపిఎం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు

బోనకల్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని రావినూతల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు శంకుస్థాపన చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడి సొంతింటి కల నెరవేరుతుంది అని, వారి కళ్ళల్లో ఆ ఆనందం కనిపిస్తుంది అని రాంబాబ్ అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కి మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గిత్తిది మెంబర్ ఉమ్మినేని కృష్ణ, గ్రామ అధ్యక్షుడు తాళ్లూరి రవి, బంధం తిరుపతిరావు, బోయినపల్లి మురళి , భద్రు నాయక్ , మోదుగుల నాగేశ్వరరావు, తాళ్లూరి అహరోను, షేక్ కరీం, బూసిపోగు వెంకటి, రూప్లా నాయక్, చిలక శివ, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎస్ఎఫ్ఐ సాయికుమార్

బోనకల్, ప్రభాతవార్త :





మండల వ్యాప్తంగా ఆయా ప్రభుత్వ పాఠశాలలో సందర్శించిన ఎస్ఎఫ్ఐ , ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ బోనకల్ మండలంలోని ఆయా హై స్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ని మరియు విద్యార్థుల తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటున్న ఎస్ఎఫ్ఐ బోనకల్ మండల కమిటీ సభ్యుడు మర్రి సాయికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని కనీసం పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులు కూడా సరిగా లేవని, బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో బాయ్స్ టాయిలెట్స్ నిర్మించాలని, అది సరిపడా తరగతి గదిలో లేవని అదనపు తరగతి గదులు ఎంత అవసరం ఉందని విద్యార్థులు కూర్చోడానికి బల్లలు కూడా సరిగా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని , శినిగి పోస్టును భర్తీ చేయాలని విద్యార్థులు తమకు తెలియజేశారని అన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజనం పెండింగ్లో ఉన్న నిధులను విడుదల చేయాలన్నారు, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ఇలా మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడం వలనే విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను పెంచాలని అన్నారు .ప్రభుత్వ పాఠశాలలో ఎక్కడి,సమస్యలు అక్కడే ఉన్నాయి, ఆయా పాఠశాలలో కనీస వసతులు మౌలిక సదుపాయాలు లేకపోవడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు, వెంటనే తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని పక్షాన రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు,ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రీ. నవీన్, లీ. రవికుమార్ పాల్గొన్నారు...

# అచ్యుతరామయ్య పనితీరు ఆదర్శనీయం

రుద్రంపూర్ జులై 31 ప్రభాతవార్త :



కారణాలు వెతకకుండా అప్పగించిన పనిని ఓర్పుతో నేర్పుతో చేయడంలో అచ్యుతరామయ్య కే చెల్లుతుందని, కొత్తగూడెం ఏరియా సివిల్ ఏజీఎం సిహెచ్ రామకృష్ణ అన్నారు. గురువారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలో డివై ఎస్. సి విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన అచ్యుతరామయ్య ఏరియా సివిల్ కార్యాలయంలో నిర్వహించిన పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమంలో దంపతులకు గజమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సివిల్ ఏజీఎం మాట్లాడుతూ..... నేటి యువతరం ఉద్యోగులు అచ్యుతరామయ్య పనితీరును ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన పనితీరును కొనియాడారు. కాంట్రాక్టర్లతో కావాల్సిన పనిని ఎలా తీసుకోవాలో ఆయనకు తెలిసిన విద్య మరి ఎవరికి రాదని అన్నారు. క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అంద రి మన్ననలను పొందారన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతార ని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో డివై ఎస్ ఈ రాజారామ్, ఈ.ఈ సుమంత్, సూపర్వైజర్ లు శ్రీనివాస్, షబ్బీర్, సివిల్ కాంట్రాక్టర్లు గుట్టకింద. శ్రీనివాస్, చిట్టి సంపత్ కుమార్ రెడ్డి, కృష్ణారెడ్డి,పఠాన్ ఖాసీం, కృష్ణమూర్తి, గోపాల్, సిరిసిల్ల రమేష్, పత్తిపాటి వెంకటేశ్వర్లు, కుమారస్వామి, కిషోర్, ముకుందం, గోపాలకృష్ణ, పల్లపు శ్రీనివాస్, పల్లపు వెంకటేశ్వర్లు, మేఘనాథ్, పెనుగడప సుధాకర్, సంపత్, గాదం రమేష్, మాధవ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల్లో విజయమే లక్ష్యంగా కార్యాచరణ

- సంక్షేమ పథకాల అమలులో జాప్యం
- సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో దండి సురేష్




బోనకల్, ప్రభాతవార్త :

రాష్ట్రంలో త్వరలో పంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ లకు ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఈ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సూచించారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ మిత్ర ధర్మాన్ని పాటించకపోతే స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం ఉంటుందని ఆయన అన్నారు. సిపిఐ బోనకల్ మండల కౌన్సిల్ సమావేశం గురువారం రావపల్లిలో ఏనుగు రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల గెలుపుతో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసే అవకాశం దక్కుతుందని పార్టీ బలానికి అనుగుణంగా పోటీ చేయాలని ఆయన సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్తో పొత్తులో ఉన్నామని ఆ పొత్తు ధర్మాన్ని పాటించి కాంగ్రెస్తో కలిసి పని చేస్తామని కాంగ్రెస్ మిత్ర ధర్మాన్ని పాటించకపోతే పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో జాప్యం జరుగుతుందని ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న విధంగా సంక్షేమ పథకాలను అమలు చేయాలని సురేష్ కోరారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా నెలకు రూ.2500 మహిళల ఖాతాల్లో జమ చేయాలని అదేవిధంగా రైతుబీమా, పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సురేష్ డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు పార్టీ కార్యక్రమం తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. డిసెంబర్ 26న జరిగే పార్టీ శత వసంతాల ముగింపు వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శత వసంత ముగింపు సభ విజయవంతానికి గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కార్యదర్శిగా ఎన్నికై తొలిసారి మండల కౌన్సిల్కు హాజరైన జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి సహా నూతన కమిటీ సభ్యులను గ్రామశాఖ ఘనంగా సన్మానించింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబు, ఏనుగు గాంధీ, ఎంపి రహీం, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు బత్తినేని నీరజ, తూము రోషన్కుమార్, రావపల్లి గ్రామశాఖ బాధ్యులు ఏనుగు రామకృష్ణ, ఏనుగు రవికుమార్, రాధాకృష్ణ, వేణు, మండల కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శిథిల భవనాల్లో విద్యార్థుల చదువులు సాగేదెట్లా...?

## వర్షాలకు పెచ్చులుడుతున్నా యి, కూలిద్దేమోనని భయం నిత్యం అవస్థలు...

కొణిజర్ల జూలై 31 (ప్రభాత వార్త):

ఉన్నత విద్యా ప్రమాణాలతో ప్రభుత్వ బడులను ఆధునీకరించి, విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలనే ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నా. అట్టి లక్ష్యాన్ని కొందరు అధికారులు నిర్లక్ష్య ధోరణి కారణంగా ప్రభుత్వ చదువుల బడులు శిథిలావస్థకు చేరి కురుస్తూ, పెచ్చులూడుతున్నా, అందులోనే చదువులు కొనసాగిస్తూ విద్యార్థులు భయం గుప్పెట్లో శిధిలావస్థలు పడుతున్నా, అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని చిన్నమునగాల, అనంతారాం గ్రామాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్న తీరుపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం. వివరాల్లోకి వెళ్తే కొణిజర్ల మండల పరిధిలో గల చిన్నమునగాల, అనంతారాం గ్రామాల్లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరుకొని సంవత్సరాల తరబడి కురుస్తూ, పెచ్చులూడి పడుతున్నా కూడా, మరో గత్యంతరం లేక ఉపాధ్యాయులు శిథిల భవనాల్లోనే విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నారు. ఐనా కూడా ఓ పక్క తల్లిదండ్రులు, విద్యార్థులు ఏ క్షణంలో ఏంజరిగి



పెచ్చులు ఊడి విద్యార్థుల మీద పడి కూలుతుందోనేమో నేనే అనుమానంతో నిత్యం భయం భయంగా బిక్కుబిక్కుమంటూ చదువులు కొనసాగించవలసిన దుస్థితి నెలకొంది. ఇట్టి విషయమై అనేకసార్లు సంబంధిత ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, శిథిల భవనాల్లో అరకొర చదువులతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వారు ప్రభుత్వానికి నివేదిక పంపగా, నూతన భవనాల నిర్మాణానికి గత ప్రభుత్వంలో మినిస్టర్ ఫండ్స్, స్కూల్ ఫండ్స్ లో భాగంగా విద్యార్థుల తరగతులకు రెండు భవనాలు అనుమతులు మంజూరై ప్రారంభమై 70!! నిర్మాణం కాగా, పూర్తి నిర్మాణానికి నిధులు మంజూరు కాకపోవడంతో గత సంవత్సర కాలంగా నిధులు రాక పనులకు పురోగతికి నోచుకోకపోవడంతో ఆరంభ సూరత్వంలా మూలన వద్దట్లు దర్శనమిస్తుండడంతో నిరుపయోగంగా మారినాయి. ఇందుకు గల ప్రధాన కారణమ అధికారులు చొరవమరిచారని పలువురి విమర్శ. తద్వారా విద్యార్థుల ఆశలు అడియాశలై, గత్యంతరం లేక పాతబడ్డ శిథిల భవనాల్లోనే చదువులు కొనసాగించే దుస్థితి నెలకొందని విద్యార్థుల తల్లిదండ్రులు ఘోషిస్తున్నారు. గతంలో అదే చిన్నమునగాల ఎస్సీ ప్రభుత్వ పాఠశాల నుండి చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది ఉన్నత శిఖరాలకు చేరుకొని ఆఫీసర్లు, అధ్యాపకులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా, పలు హోదాల్లో స్థిరపడి జిల్లాలోనే ప్రతిభావంతులకు, ఉత్తమ విద్యకు ఆదర్శ గ్రామంగాగా నిలిచిన ఘన చరిత్ర ఉండగా. నేడు అదే పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో అందుకు భిన్నంగా మారి విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి చదువులు సాగని దుస్థితి నెలకొంది. ఇట్టి విషయమై ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి, నూతన పాఠశాల భవనానికి పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేసి, విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందేలా చొరవ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఎంపీడీవో సరస్వతి, సెక్రటరీ వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ

వైరా జూలై 31 (ప్రభాతవార్త):

వైరా మండల మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది సెక్రటరీలు మరియు ఎన్జీవో సిబ్బంది ఆధ్వర్యంలో మరియు అదే విధంగా ఈరోజు గన్నవరం సెక్రటరీగా పని చేస్తున్నటువంటి చిట్టిమోతువెంకటేశ్వర్లు ను తనకు వైరా సాయిబాబా కళ్యాణ మండపంలో పంచాయతీ సెక్రటరీల సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దానికి వైరా మండల స్పెషల్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ గారు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి సీఈఓ దీక్ష రైనా వివిధ మండలాల ఎంపీడీవోలు సెక్రటరీలు అదేవిధంగా మాజీ జడ్పీటీసీలు, సరస్వతి, చిట్టిమోదు వెంకటేశ్వర్లు బంధుమిత్రులు వారి కుటుంబ సభ్యులు అంతా కూడా హాజరై వారి ఉద్యోగ జీవితంలో వారు చేసిన సేవలను కొనియాడుతూ వారిని ఘనంగా సన్మానించడం జరిగిందిభవిష్యత్తులో వారికి నచ్చిన రంగంలో సేవ చేస్తూ మంచి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ పాల్గొని పదవి విరమణ చేసిన వారికి శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమం పాల్గొన్నవారు కట్ల రంగారావు, బొర్రా రాజశేఖర్, సురేందర్ పమ్మి అశోక్, కట్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## ఎస్సై రామారావు ను అభినందించిన సీపీ

వైరా జూలై 31 (ప్రభాత వార్త):



గత ఏడాది నవంబర్ లో విధులకు వెళ్తున్న ఖమ్మం యూనిట్ కు చెందిన హోంగార్డు బాణాల రామచారి కి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రముగా గాయపడి తన కాలు కోల్పోయడు. కాలు కోల్పోయి ఇంటి వద్దనే ఉంటున్న హోంగార్డుకు పోలీస్ కమిషనర్ సూచనలతో వైరా ఎస్ఐ రామారావు చొరవ తీసుకుని విజయవాడ కు చెందిన స్వచ్ఛంద సేవకుడు, రిటైర్డ్ విద్యుత్ శాఖ ఉద్యోగి శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో ఇటీవల అదునాతన కృత్రిమ కాలు బాణాల రామాచారికి అందించడం జరిగింది. అదేవిధంగా విధి నిర్వహణతో పాటు సేవా కార్యక్రమాల్లో రామారావు చేస్తున్న పనితీరును సి పి సునీల్ అభినందించారు. ఇప్పటికే రామారావు ఉద్యోగంలో చేరిన ముందు చేరక ముందు నుంచి తన వంతు సేవా కార్యక్రమాల్లో ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు కూడ వైరా ఎస్ఐ పి రామారావును అభినందిస్తున్నారు.

## పారిశుధ్యం పై సిపిఎం సంతకాల సేకరణ

.!వైరా జూలై 31 (ప్రభాత వార్త):

వైరా మున్సిపాలిటీ పరిధిలో సుందరయ్య నగర్లో డ్రైనేజ్ వ్యవస్థ, ఖాళీ ప్లాట్ లలో పెరిగిన చెట్లు, దోమలు, పందులు, విష సర్పాలకు ఆవాసాలుగా మారాయి. విరిగిపోయిన విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారడంతో ప్రజలు భయంతో జీవిస్తున్నారు. మంచి నీటి పైపుల్లో మురుగు నీరు చేరుతోందని స్థానికులు ఆరోపించారు. శీతీగ/3/2/1 460913861853 విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉన్న అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి స్తంభాలు మిగిలిన ప్రాంతాల్లో కూడా పునరుద్ధరించాలి. ఇళ్ల మధ్య ఉన్న మిడిల్ పోల్స్ తొలగించాలి. సర్వేలో వచ్చిన సమస్యలను మున్సిపాలిటీ కమిషనర్ వెంటనే గమనించి, డ్రైనేజ్, విద్యుత్, పారిశుధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, వార్డు అభివృద్ధికి కేటాయించిన నిధులను పారదర్శకంగా వినియోగించాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తోంది. లేని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి నాగుల్ పాషా, మాజీ ఎంపీపీ బొంతు సమత, శ్రీనివాస్ రావు, తోట కృష్ణ వేణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు

కామేపల్లి,జూలై 31 (ప్రభాతవార్త):

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బి.సాయికుమార్ హెచ్చరించారు. గురువారం పోలీస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిం చారు. వాహన తనిఖీలను నిర్వహించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపు తున్న జెసిబి, నాలుగు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. తగుచర్యలునిమిత్తంవాటినిమండలఅధికారులకు అప్పగించారు.

## గోవిందప్రాల పాఠశాలను సందర్శించిన తహశీల్దార్

కామేపల్లి,జూలై 31 (ప్రభాత వార్త):

గోవింద్రాల ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను తహసీల్దార్ సిహెచ్ సుధాకర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రతిభాపాటవాల ను పరిశీలించారు. విద్యార్థుల తో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. పాఠశాలలో ఉన్న మూత్రశాలలు, కిచెన్ షెడ్ ను, మధ్యాహ్న భోజన బియ్యాన్ని పరిశీలించారు. పాఠశాల తరగ తి గదులను పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయాల ని కోరారు. పాఠశాలలో ఉన్న వసతులపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజనం ఏజె న్సీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అయిల్ ఫాంతో అధిక లాభాలు

కారేపల్లి జూలై 31 (ప్రభాతవార్త)

అయిల్ ఫాం ఇతర వ్యవసాయ పంటలతో పోలిస్తే, అన్ని విధాల లాభదాయకమని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్ అన్నారు. గురువారం చీమలపాడులో రైతు పోతుల వెంకటేశ్వర్లు ఆయిల్ పామ్ తోటను సందర్శించారు ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 ఏండ్లు ఆదాయాన్ని ఇచ్చే పంట అన్నారు. కోతులు, ప్రకృతి వైపరీత్యాల నుండి హాని తక్కువతో పాటు చీడ పీడలు తక్కువగా ఆశిస్తాయన్నారు. అయిల్ ఫాం మార్కెటింగ్ సౌకర్యం ఉందన్నారు. ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల నుంచి నూనె రికవరీ పర్సంటేజ్ ప్రకారం ధరను రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుందన్నారు. రూ.193 విలువ గల మొక్కను ప్రభుత్వం రాయితీ మీద రూ.20 అందిస్తుందన్నారు. దీంతో పాటు నాల్గేండ్ల పాటు ఏడాదికి ఎకరాకు రూ. 4,200 చొప్పున నిర్వహణ ఖర్చుల చొప్పున ఇస్తుంద న్నారు. ఆయిల్ పామ్ పంటకు ఎస్సీ, ఎస్టీ లకు 100 శాతం, బీసీ, చిన్న సన్నకారు రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు ఇస్తుందన్నారు. ఆయిల్ పామ్ తోటలలో డ్రిప్ ఇరిగేషన్ కు, ఒక ఎకరానికి రూ. 50,918 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. పోతుల శ్రీనివాస్ డ్రాగన్ ఫ్రూట్ తోటను సందర్శించి, రైతు చేప డుతున్న సస్య రక్షణ చర్యలను, లాభాలను అడిగి తెలుసుకున్నారు.

## ఉత్తమ ఫలితాలకు విద్యార్థులు పాటుపడాలి

కారేపల్లి జూలై 31 (ప్రభాతవార్త



విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా ఉత్తమ ఫలితాలు సాధన కోసం పాటుపడాలని ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గల మోడల్ స్కూల్, ఏకలవ్య పాఠశాలలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంలో భాగంగా మధ్యాహ్నం భోజనం పథకం విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అదేవిధంగా పాఠశాలలోని మరుగుదొడ్ల సరుకు నిల్వ ఉన్న రూములను వంట చేసే ప్రాంతాలను వంట పాత్రలను పరిశీలించారు . విద్యార్థిని విద్యార్థులతో పరిస్థితులు భోజనం ప్రతిరోజు ఇలానే పెడుతున్నారా లేదా ఎటువంటి అనారోగ్యాలు కారణాలు జ్వరములు ఏమైనా ఉన్నాయా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకోవాలని సూచించారు.. దీనితోపాటుగా విద్యార్థులు ఉపాధ్యాయుల హాజర శాతాన్ని కూడా పరిశీలించి స్కూల్లో ఉన్నటువంటి మౌలిక వసతులు భోజనం కిచెన్ షెడ్డు స్టాక్ రూము అన్నిటిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ హరీష్ వీఆర్ఏఈ నరేంద్ర కుమార్ పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

## త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి

కారేపల్లి జూలై 31(ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలనిత్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేయాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి చంద్రప్రకాష్ అన్నారు. కారేపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు నిర్దేశిత కొలతల ప్రకారం ఇంటి నిర్మాణం చేయాలని.. ఏమైనా సందేహాలు ఉంటే హౌసింగ్ ఏఈని సంప్రదించాలని తెలిపారు. ముందు లబ్ధిదారుడు చూపించిన స్థలంలో కాకుండా మరోచోట ఇల్లు కట్టుకుంటానంటే ఆ ఇంటిని అధికారులు రద్దు చేస్తార న్నారు. ముగ్గు పోసిన తర్వాత గ్రామ కార్యదర్శికి సమాచారం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కార్యదర్శి క్షేత్రస్థాయికి వచ్చి ఫొటోలు తీసి ఆన్లైన్లో అప్లోడ్ చేస్తారు. అనంతరం నిర్మాణ ప్రదేశాన్ని జియో ట్యాగింగ్ చేస్తారు. ముగ్గు పోసే సమయంలో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం ఉండదు. పునాది పూర్తయిన తర్వాతే తొలి విడతలో రూ.లక్షను లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోల గాని శ్రీనివాస్ గౌడ్ ఎండి అనీఫ్ చీమల దారి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెం మండలం రైతులకు జలకల

**దశాబ్దాల సాగునీటి కల సాకారం చేయనున్న మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్**

**లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల**

**రూ 66 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్**

**36 చెరువులకు పైప్ లైన్ ద్వారా సాగునీరు.**

**3 వేల ఎకరాలు ఆయకట్టుట్రైయల్ రన్ సీఎం రేవంత్**

**మంత్రి తుమ్మల పై హర్షం వ్యక్తం చేస్తున్న రైతాంగం**



రఘునాథపాలెం జూలై 31 ప్రభాత వార్త

రఘునాథ పాలెం మండలం.ఖమ్మం నియోజక వర్గంలో ఉన్న ఈ మండలం ఖమ్మం నగరానికి కూత వేటు దూరంలో ఉంది. పక్కనే సాగర్ కాలువ నీరు, మున్నేరు ఉన్న 50 ఏళ్లగా పక్కనే ప్రవహిస్తున్న ఈ మండల భూములు మాత్రం సాగునీటికి నోచుకోలేదు. ఇక్కడి భూములు సారవంత మైనవే కాదు ఖరీదైన భూములు.ఎకరం యాభై లక్షల నుంచి కోటి దాకా ధరలు ఉన్నాయి.సాగు నీటి వసతి లేక పోయినా రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల ఉద్యాన పంటలకు బాగా అనువైన భూములు కావడంతో ఖరీదు ఎక్కువ.గిరిజనులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో సాగు నీటి కష్టాలు. దశాబ్దాలుగా సాగు నీటి కోసం ఎదురు చూపులు.ఇలాంటి తరుణంలో ఖమ్మం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున బరిలో నిలిచిన తుమ్మల ఎన్నికల ప్రచారంలో సాగు నీటి కలను సాకారం చేసేలా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ తెస్తానని తుమ్మల వాగ్దానం చేశారు.రేవంత్ సర్కార్ కొలువు తీరడంతో ఇచ్చిన మాట నిలుపుకున్నారు మంత్రి తుమ్మ మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ రూపకల్పన ఇలారఘునాథ పాలెం మండలం భూములకు పక్కనే సాగర్ కెనాల్ ఉన్నా మరోపక్క మున్నేరు ఉన్నా సాగు నీటి వసతికి అనేక ఆటంకాలు. భౌగోళికం గా భూములు కాలువ ఏరు కంటే ఎత్తుగా ఉండటంతో సాగు నీరు అందని దుస్థితి.ఖమ్మం నియోజక వర్గ ఎమ్మెల్యే గా తుమ్మల ఎన్నికవ్వడం మంత్రి వర్గంలో ఉండడంతో తన సొంత నియోజక వర్గంలో రైతాంగం సాగు నీటి కలను సాకారం చేయాలని పట్టుదలతో తుమ్మల స్వయంగా రూపకల్పన చేసారు మంచు కొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు.నాగార్జున సాగర్ మేజర్ కెనాల్ పై వెంకటాయపాలెం డీఫ్ కట్ వద్ద పంప్ హౌస్ ఏర్పాటు చేసి అక్కడ నుంచి సాగు నీళ్ళను లిఫ్ట్ చేయడానికి రూపకల్పన చేసారు.పంప్ హౌస్ వద్ద లిఫ్ట్ చేసిన నీళ్ల పైప్ లైన్ ద్వారా మంచుకొండ దేవర బోడు గుట్ట పై నిర్మాణం చేసిన డెలివరీ సిస్టర్న్ కు చేరుతాయి..సాగర్ కెనాల్ నుంచి 38 క్యూసెక్కుల నీటిని లిఫ్ట్ చేస్తే పైప్ లైన్ ద్వారా.. 9 కిలో మీటర్ల దూరంలో ఉన్న డెలివరీ 36 చెరువులకు నీరు పైప్ లైన్ల ద్వారా చేరుతాయి.ఆరు సెగ్మెంట్ లుగా చెరువులను విడతల వారీగా నింపుతారు.మొత్తం పైప్ లైన్లు 35 కిలో మీటర్ల నిడివితో ఉన్నాయి.డెలివరీ సిస్టర్న్ నుంచి చెరువులకు గ్రావిటీ తో నీళ్ళు చేరతాయి.లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు నిరంతరం పరిశీలన చేస్తున్న మంత్రి తుమ్మల మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను మంత్రి తుమ్మల నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.పంప్ హౌస్ పనులు పైప్ లైన్ పనులు క్షేత్ర స్థాయిలోకి వెళ్ళి పలుమార్లు పరిశీలన చేసారు.పెరగనున్న భూగర్భ జలాలు....మత్స సంపమంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వల్ల రఘునాథ పాలెం మండలం సస్య శ్యామలం అవ్వడం తో పాటు, చెరువుల్లో సమృద్ధిగా నీరు నిలవ ఉంటే చుట్టు పక్కల భూగర్భ జలాలు పెరుగుతాయి.దాంతో బోరు బావులుతో సాగు చేసే రైతాంగం కు కష్టాలు తీరినట్లే. చెరువుల్లో నీరు నిండుగా ఉంటే చేపలు పెరగడం తో మత్స్య కారులకు ఉపాధి కలుగుతుంది.చెరువుల్లో నీరు నిండుగా ఉండటం వల్ల కుల వృత్తులు వారికి ఉపాది అవకాశాలతో పాటు జీవ7 వైవిధ్యం తో పల్లెలు పచ్చగా మారతాయి.మంచు కొండ లిఫ్ట్ ఇరిగేషన్ ఆయకట్టు కింద.. ఎక్కువగా గిరిజనులు ఉన్నారు.దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ మంత్రి తుమ్మల సీఎం రేవంత్ అపర భగీరథులు గా నిలిచారని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




## సాగర్ జలాలతో భావోజి తండా చెరువు జలకల

రఘునాథపాలెం జూలై 31 ప్రభాత వార్త.



మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు ఆదేశాల మేరకు 66 కోట్లతో నిర్మించిన మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తిపోతల పథకం ద్వారా రఘునాథపాలెం మండలంలో ఉన్న 36 చెరువులు సాగర్ జలాలతో నిండాలని ఉద్దేశంతో ఈరోజు బావోజి తండా చెరువుని సాగర్ జలాలతో నింపి విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల రైతులు మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు గారి చిత్రపటానికి పాలాభిషేకంత చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వాంకుడోత్ దీప్లానాయక్ ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు రఘునాథపాలెం సొసైటీ చైర్మన్ తాత రఘురాం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంటాల ప్రసాద్ పూర్ణ గారు మోతిలాల్ బండి వెంకన్న గ జంపన్న గ్రామ శాఖ అధ్యక్షులు ధరావత్ రామకోటి శంకర్ ధరావత్ సుధాకర్ అలాగే రైతులు , కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమానికి విజయవంతం చేయడం జరిగింది.

## సీతారామ ప్రాజెక్ట్ నిధులు విడుదల కోసం గ్రీన్ చానల్ ఏర్పాటు చేయాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

ఖమ్మం,ప్రభాతవార్త

గోదావరి జలాలు పాలేరు రిజర్వాయర్ అనుసంధానం కోసం దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టు నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి వర్గం సవరించిన అంచనాల ఆమోదం తోపాటు నిధులు విడుదల కోసం గ్రీన్ చానల్ ఏర్పాటు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఖమ్మం అర్బన్ రైతు సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం 2916 లో రూ 13,0057 కోట్ల రూపాయలు అంచనా తో సీతారామ ప్రాజెక్ట్ పనులు ప్రారంభం చేయడం జరిగింది అని నేడు రాష్ట్ర ప్రభుత్వం తిరిగి 19,325 కోట్ల రూపాయలు ఖర్చు అంచనా పెంచి రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది అని , నిధులు మాత్రం 202526 బడ్జెట్లో కేటాయింపులు 665 కోట్ల రూపాయలు మాత్రమే అని అన్నారు, పెంచిన అంచనా 6,268 కోట్ల రూపాయలు అని, కేటాయింపులు కి, పెరిగిన ఖర్చు అంచనా కి భూమికి , ఆకాశం కు మధ్య ఉన్న దూరం అంతా ఉందని అన్నారు,సవరణ అంచనాల ఆమోదం తోపాటు నిధులు కేటాయింపులు కూడా పెంచాలని డిమాండ్ చేశారు, గత 2024 ఆగస్టు 15 వైరా రైతు సంబరాల సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి 2026 ఆగస్టు 15 నాటికి సీతారామ పనులు పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా లో 7 లక్షల ఎకరాల సాగు భూములు కు నీరు అందిస్తామని ప్రకటించారు అని గుర్తు చేశారు, ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవడం కోసం, రైతులు ప్రయోజనాలు కోసం రాష్ట్ర ప్రభుత్వం సీతారామ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయుటకు గ్రీన్ చానల్ ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, అర్బన్ రైతు సంఘం మండల అధ్యక్షులు ఎర్రబోయిన గోవిందరావు, వెంకయ్య, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో దంత వైద్య శిబిరం

ఖమ్మం విద్యా విభాగం జూలై 31, ప్రభాత వార్త:




స్థానిక స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో గురువారం పాఠశాల చిన్నారులకు దంత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వారి దంతాలను వైద్యులకు క్షుణ్ణంగా పరిశీలించి దంత సంరక్షణ పట్ల అవగాహన కల్పించారు. స్థానిక మమత దంత వైద్య కళాశాల వైద్యులు పాఠశాల చిన్నారుల పళ్ళు వరుసలను పరిశీలించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనపు కృష్ణ చైతన్య మాట్లాడుతూ శరీర ఆరోగ్యానికి దంత సంరక్షణ కీలకమని తెలిపారు. అందుకే పాఠశాల విద్యార్థులు ప్రతిరోజు దంతాలను సంరక్షి ంచుకోవడంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల దంత సంరక్షణ పట్ల జాగ్రత్తలు పాటించినప్పుడే పిల్లల ఆరోగ్యం ఉత్తమంగా ఉంటుందన్నారు. పాఠశాల డైరెక్టర్ చింతని సుకన్య,ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 19వ డివిజన్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ



ఖమ్మం కార్పొరేషన్ జూలై 31 ప్రభాత వార్త

ఖమ్మం నగర పరిధి19వ డివిజన్ లోని డీలర్ ఆకుల. వీరభద్రం రేషన్ షాప్ నెంబర్. 48 లో రేషన్ కార్డు లబ్ధిదారులకు 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ కొత్త రేషన్ కార్డ్, కొత్త రేషన్ కార్డులో పేర్లు జతపరిచినవి మరియు రేషన్ కార్డులో పేర్లు సవరించినవి 30 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు గురువారం అందజేయడం జరిగినది. పాషా, భాస్కర్, నర్సి రెడ్డి, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి త్ర, కన్నెబోయిన ముత్తయ్య, వీరస్వామి మరియు

## మణుగూరు ఏరియాలో 86 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

- ఒకనెలలోనే ఏరియాలో 704 ఎంఎం వర్షపాతం
- ఈ నెల20న మణుగూరుఓసీ విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణ
- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాకు జూలై మాసానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 7 లక్షల58వేల 500 టన్నులకు గాను 6లక్షల 51వేల 331 టన్నులు సాధించి 86 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదుచేసినట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన గురువారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితో సాధ్యమైనంత వరకు రక్షణతో కూడిన ఉత్పత్తి పైనే ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. అదేవిధంగా జూలై మాసంలో ఏరియా 6లక్షల 48వేల 24 టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఓవర్ బర్డెన్ డిపార్ట్‌మెంటల్‌గా 12 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 7లక్షల 22వేల క్యూబిక్‌మీటర్లు వెలికితీసి 60శాతం నమోదు చేశామన్నారు. వర్షం వలన ఓబీ వెలికితీతలో వెనుక బడ్డామని. ఒక్కనెలలోనే ఏరియాలో 704 ఎంఎం శాతం వర్షపాతం నమోదైందన్నారు. అందువల్లనే బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీత తగ్గిందన్నారు. మణుగూరు ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు సమిష్టిగా కృషిచేస్తున్నామని తెలిపారు. మణుగూరు ఓసీ విస్తరణ కోసం భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని, ఈ నెల 20న మణుగూరులోని సుభాష్‌చంద్రబోస్ మైదానంలో మణుగూరుఓసీ విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించినున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటరామారావు, కేపీయూజీ పీవో వీరభద్రరావు, ఏజీఎం(ఈఅండ్ఎం) రాంబాబు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(సివిల్) శివప్రసాద్, డీవైసీఎంవో జ్యోతీర్మయి, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, డీవైఎస్ఈ డీవీఎస్ఎన్.ప్రవీణ్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.




## పదవీవిరమణ సన్మానోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వివిధ విభాగాల్లో పనిచేసి పదవీవిరమణ పొందిన ఉద్యోగులను స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు గురువారం ఘనంగా సన్మానించారు. పదవీవిరమణ పొందిన డీజీఎం(ఎస్ఎంఎస్‌ప్లాంటు) వి.నర్సింహస్వామి, జూనియర్ అకౌంటెంట్ టి.వెంకటరమణ, జూనియర్ అసిస్టెంట్ కుందూరి వెంకిరెడ్డిలను పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటరామారావు, కేపీయూజీ పీవో వీరభద్రరావు, ఏజీఎం(ఈఅండ్ఎం) రాంబాబు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(సివిల్) శివప్రసాద్, డీవైసీఎంవో జ్యోతీర్మయి, డీజీఎం(ఓసీస్టోర్స్) రామకృష్ణ, ప్రాజెక్టు ఇంజనీరు వీరభద్రుడు, ఎస్ఈ సతీష్‌కుమార్, ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజ్, ఐటీ మేనేజర్ సాయిల సురేష్, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, డీవైఎస్ఈ డీవీఎస్ఎన్.ప్రవీణ్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకాంక్ష మేళా

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 ః**



మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని రైతువేదిక నందు మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సంపూర్ణత అభియాన్ సమాన్ సమారోహ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆకాంక్షమేళా నిర్వహించారు. మణుగూరు ఏడీఏ బి.తాతారావు మాట్లాడుతూ.. రైతులు అజోల్లాను వరిపొలాల్లో, నీటి కుంటల్లో వేసి పెంచాలని అన్నారు. దీన్ని పశువుల దానా, కోళ్లు, చేపల మేతగా వాడుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గంలోని ఏవోలు, ఏఈవోలు, మత్స్య, ఉద్యానశాఖ అధికారులు, ఆత్మ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు కోర్టు సమస్యలపై బార్‌కౌన్సిల్ చైర్మన్‌ను వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 ః**



మణుగూరు ప్రథమశ్రేణి జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మణుగూరు బార్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం తెలంగాణ రాష్ట్ర బార్‌కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి, బార్‌కౌన్సిల్‌ఆఫ్‌ఇండియా సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యులు గోకుల రామారావులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బార్‌అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాసరెడ్డి, సీనియర్ న్యాయవాది ఎస్వీ రమణారెడ్డి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చిర్రా రవికుమార్, లైబ్రరీ సెక్రెటరీ గురుకృష్ణ, స్పోర్ట్స్ సెక్రెటరీ కె.వీరమధుసూదన్, కమిటీసభ్యులు రుద్ర వెంకట్, అంకం సర్వేశ్వరరావు, వాగబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసమే ఐలూ

- రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 ః**



రాజ్యాంగ పరిరక్షణ కోసమే ఐలూ పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు, ఐలూ రాష్ట్రకమిటీ సభ్యులు కొల్లి సత్యనారాయణ అన్నారు. ఆయన గురువారం మణుగూరు పట్టణంలోని మౌనికారెస్టారెంట్ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆలిండియా లాయర్ యూనియన్(ఐలూ) ఒక పటిష్టమైన న్యాయవాదుల యూనియన్‌గా ఉందని, దేశవ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. ఐలూ స్వతంత్ర్యంగా తన ప్రత్యేక రాజ్యాంగం ప్రకారమే నడుస్తుందని, ఇది ఎలాంటి కుల, వర్గ, రాజకీయ పార్టీల ప్రభావానికి లోనయ్యే వ్యవస్థ కాదన్నారు. దేశంలో న్యాయవాదుల హక్కులు, ప్రజాస్వామ్య సూత్రాలు, రాజ్యాంగ పౌరహక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా జూనియర్ న్యాయవాదులకు సమాజం, చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఐలూ ఆధ్వర్యంలో సెమినార్లు, క్లాసులు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. న్యాయవాదుల శ్రేయస్సు కోసం ఐలూ చేస్తున్న కృషిని యువన్యాయవాదులు గుర్తించి దానికి తోడ్పాటుగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం మణుగూరు కోర్టు ఐలూ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా పోశం భాస్కరరావుతో పాటు దాసరి కవిత, అమృతలూరి రామ్మోహన్‌రావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, అంకం సర్వేశ్వరరావు, వలసాల శైలజ, గద్దల సాంబశివరావు, వాగబోయిన రమేష్, జాహ్నవిలను కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిల్‌సభ్యులు జలసూత్రం శివరాంప్రసాద్, ఎంవీ ప్రసాదరావు, పొనుగోటి కిషన్‌రావు, పాయం రవివర్మ, బందారు అరుణ్‌చంద్, గౌతమ్, కూర్మ విజయారావు, నాగార్జునరెడ్డి, లావణ్య, సునీత, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## మహాగర్జనను విజయవంతం చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 ః**



ఈ నెల 13న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాగర్జనను విజయవంతం చేయాలని జిల్లా నాయకులు ములకలపల్లి రవిమాదిగ, మచ్చా ఏడుకొండలు మాదిగలు కోరారు. గురువారం మణుగూరులో మహాగర్జన సన్నాహక సదస్సు నిర్వహించారు. మందాకృష్ణ మాదిగ పిలుపుమేరకు కాంగ్రెస్‌ప్రభుత్వం మానిఫెస్టోలో పెట్టిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న మహాగర్జణ బహిరంగసభకు పినపాక నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దసంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రమణయ్యమాదిగ, బోయిళ్ల వెంకటేశ్వర్లుమాదిగ, కొమ్ము హుస్సేన్‌మాదిగ, గురునాథంమాదిగ, కృష్ణమాదిగ, వెంకటేశ్వర్లుమాదిగ, రాము మాదిగ, శ్రీనివాస్, కొండయ్య, కళ్యాణ్‌బాబు మాదిగ, శ్రీను మాదిగ, బాలకృష్ణ మాదిగ, సుహాసిని మాదిగ, రమాదేవి మాదిగ, ధనలక్ష్మిమాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) పల్లెబాట

**అశ్వాపురం(ప్రభాతవార్త):**



మల్లెలమడుగు గ్రామ పంచాయతీ లో గ్రామ సమస్యలను పరిష్కరించాలంటూ ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావటానికి సిపిఐ (యం) పార్టీ పల్లె బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం లోపించిందని,డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని,డ్రైనేజీ వాటర్ రోడ్ల మీద ప్రవహిస్తుందని,రైతుల పొలాలకు వెళ్ళే సాగు నీటి కాలువ పూరి మధ్యగా ఉందని,దీని వల్ల రోడ్లు కొట్టుకు పోతున్నాయని,దీనిని పూడిక తీసి సైడ్ వాల్ లు నిర్మించాలని, వీధిలైట్లు వెలగటం లేదని,మండల పరిషత్ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని,చెత్త సేకరణ లేక ఎక్కడికి అక్కడే దిబ్బలు పడి ఉన్నాయని ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు, ప్రజలుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనిచో సమస్యలున్న ప్రజానీకాన్ని ఏకం చేసి పోరుబాట పడతామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బ్రహ్మాచారి, గద్దల శ్రీనివాసరావు, మండల, గ్రామ నాయకులు దండి రాములు, బొమ్మరాతి రామయ్య, పినికెశి సుధాకర్ రెడ్డి, గొడుగు వెంకన్న, సర్గం రాఘవులు, పగడాల అశోక్ రెడ్డి ఆవుల సుధాకర్, తూము వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయం ముందు ఐఎఫ్టియు ధర్నా

**ఇల్లందు, అర్బన్, జులై 31, ప్రభాతవార్త :**

సిహెచ్‌పిలో పనికోల్పోయిన కార్మికులందరికీ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)ఇల్లందు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లెందు సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్షులు రావూరి ఉపేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈధర్నా కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఎస్ సి సి డబ్ల్యూ యు)రాష్ట్ర అధ్యక్షులు ఎండి. రాసుద్దిన్,తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ, కెటిసి లో బొగ్గు నాణ్యత లేదనే పేరుతో బొగ్గు రవాణా నిలిపివేయడంతో ట్రాన్స్పోర్ట్,రైల్వే వాగిన్లు ఆగిపోవడంతో కార్మికులు ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పని లేకపోవడంతో కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి సి హెచ్ పి కి బొగ్గు రవాణా జరిగే విధంగా తగిన చర్యలు చేపట్టాలని,




పనికోల్పోయిన కార్మికులందరికీ ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ కార్యదర్శి డి.మోహన్ రావు, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు కొండపల్లి శ్రీనివాస్, ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా కమిటీ నాయకులు ఆదెర్ల అంజయ్య, సింగారపు శ్రీను,తొగర సామెల్, రామిశెట్టి నరసింహారావు, డి.నూ నేశ్వరరావు, ఏ.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగన్న ఆశయాలను కొనసాగిస్తాం: శాంతయ్య

**గుండాల, జులై 31 ప్రభాతవార్త :**

మండలంలోని ముత్తాపురం గ్రామంలో గురువారం కామ్రేడ్ లింగన్న 6వ వర్ధంతి. సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా అర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా మండల నాయకులు ఎట్టి రాంబాబు. అధ్యక్షతన వహించారు. మండల కమిటీ కార్యదర్శి కొమరం శాంత య్య మాట్లాడుతూ కామ్రేడ్ లింగన్న ఇవాల్టికి మరణించి. 5 సంవత్సరాలు నిండి. 6వ. సంవత్సరములో అడుగుపెట్టడం జరుగుతున్న నేపథ్యంలో గ్రామ గ్రామాన వర్ధంతి సభలు జరపాలని కోరారు. అజ్ఞాత దళ నేత లింగన్న ఈ ప్రాంతా ప్రజలకు ఎంతో తోడ్పాటు అందించారని ఈ ప్రాంతానికి వెలుగు చూపాడని ఆయన జీవితం ఎంతో చైతన్యవంతమైనది అన్నారు. దొరన్న, ఎల్లన్న, బాటన్న, రవన్న, రాయల చంద్రశేఖర్అన్న ల వాళ్లతో మమేకమై ఎంతో చైతన్యమైన రాజకీయ భవిష్యత్తును ఎంచుకున్నాడని గ్రామ కమిటీ స్థాయి నుంచి అంచలంచలుగా రాష్ట్ర కమిటీ స్థాయి వరకు ఎదిగాడని అన్నారు. మరీ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసి గిరిజనుల కోసం శక్తి వంచన లేకుండా కష్టపడి పోడు భూముల హక్కుల కోసం ఫారెస్ట్ అధికారులతో



చర్చలు జరిపి పోడు భూముల హక్కులను సాధించి పెట్టాడని తన సేవలు మరువలేనివని అన్నారు. గుండాల ప్రాంత ప్రజలను చైతన్యవంతం చేసి ఏజెన్సీ గ్రామా లలో విద్యా, వైద్యం, రహదారుల కోసం వ్యవసాయ రైతులకు వడ్డీ వ్యాపారాల ఆగడాలను అరికట్టారని ఈ సమస్యలన్నీ పరిష్కరించడంలో కామ్రేడ్ లింగన్న పాత్ర ఎంతో గొప్పగా ఉండడం చూసి ఓర్వలేక ఆనాటి టిఆర్ఎస్ కేసిఆర్ ప్రభుత్వం కామ్రేడ్ లింగన్నను హత్య చేయడం జరిగిందని ఆరోపించారు. కామ్రేడ్ లింగన్న ఆశయ సాధన కోసం గుండాల మండల ప్రజలు ఉద్యమించినప్పుడే నిజమైన నివాలి అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా. పిలుపు నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూనెం కృష్ణ, కొమరం శ్రీను తాటి సత్యం గట్టి రమేష్ పూణెం నారాయణ, ఎట్టి సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పనితీరును మెరుగుపర్చాలి

**ఇల్లందు టౌన్, జులై 31, ప్రభాతవార్త:**

ఇల్లందు, పరిసర ప్రాంతలైన రోళ్లపాడు, పూబెల్లి, రోళ్లగడ్డ, బద్దు తండా పరిసర ప్రాంతాలలో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పనితీరును మెరుగుపర్చాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. ఈనెల 26న జరిగిన దిశ మీటింగ్ లో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ పనితీరు గురించి ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రస్తావించడం జరిగింది. దింతో గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు బిఎస్ఎన్ఎల్ అధికారులు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. రోళ్లపాడు,



పూబెల్లి, రోళ్ల గడ్డ, బద్దు తండా పరిసర ప్రాంతాలకు బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పనితీరు గురించి ఎమ్మెల్యేను అడిగి తెలుసుకున్నారు. పూబెల్లి గ్రామాన్ని అధికారులతో కలిసి సందర్శించి సిగ్నల్ యొక్క సాంకేతిక సమస్యలు తెలుసుకొని తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్య లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజీఎం సుభాష్, ఎస్డిఈ సక్రు, జేటిఓ సైదులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు శివరాంజి, ఎమ్మెల్యే పిఏ రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్ దేవులపల్లి మోహన్ రావు మృతికి సిపిఎం సంతాపం

**ఇల్లందు,అర్బన్, జులై 31, ప్రభాతవార్త:**

ఇల్లందు పట్టణం సిపిఎం వినోభా కాలనీ శాఖ సభ్యులు, మున్సిపల్ వర్కర్ కామ్రేడ్ దేవులపల్లి మోహన్ రావు ఆకస్మాతుగా మరణించడం జరిగింది. వారి భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న సీపీఎం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మచ్చా వెంకటేశ్వర్లు , రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ అన్నవరపు కనకయ్య, కామ్రేడ్ ఏజె రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ అబ్దుల్ నబి మండల కార్యదర్శి కామ్రేడ్



ఆలేటి కిరణ్ మరియు మండల కమిటీ, పార్టీ సభ్యులు నివాళ్లు అర్పించి వారి మృతికి సంతాపం ప్రకటిస్తూ వారు మరణం పార్టీకి తీరని లోటని వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ సంతాపం తెలియ చేసిన వారిలో పార్టీ మండల నాయకులు తాళ్లూరి కృష్ణ, సంధ్య, మరియా, కొడెం బోస్, వజ్జా సురేష్, సుడిగాలి వెంకటనర్సయ్య, ఎం.లక్ష్మి, కడారి వెంకటమ్మ, కాంతమ్మ, సోమలక్ష్మి, యకమ్మ, మమత, పాల్గొన్నారు.

## మంత్రి దంపతులను కలిసిన ఎమ్మెల్యే సతీమణి

**ఇల్లందు టౌన్, జులై 31, ప్రభాతవార్త:**

తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాధురి దంపతులను ఖమ్మంలోని మంత్రి కార్యాలయంలో గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## లింగన్న ఆశయాల సాధనకై పోరాడుదాం

**- ఎండి రాసుద్దీన్**

**ఇల్లందు, అర్బన్, జులై 31, ప్రభాతవార్త :**



సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు,అజ్ఞాతదళ నేత అమరుడు పూనెం లింగన్న ఆశయాలు సాధనకై పోరాడాలని సిపిఐ(ఎమ్ ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు పట్టణ కార్యదర్శి ఎండి. రాసుద్దీన్,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కుసారంగపాణి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం ఇల్లందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన లింగన్న 6వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడాతూ,భూమి,బుక్తి,విముక్తి కోసం నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యం కొరకు ప్రతిఘటన పోరాటంలో కామ్రేడ్ లింగన్న అమరుడయ్యారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూముల సాధన కొరకు వాటి పట్టాల కొరకు ఎన్నో పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలకు విరుద్ధంగా ఖనిజ సంపదను దోపిడిదారులకు కట్టబెట్టేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకున్నందుకే ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం కామ్రేడ్ లింగన్నను బూటకపు ఎన్కౌంటర్లో కాల్చి చంపిందని అన్నారు.లింగన్న ఆశయ సాధన కొరకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి ట్రైబల్ ఫారం(ఏఐటిఎఫ్)జిల్లా కన్వీనర్ మోకాళ్ళ రమేష్ సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు తోడేటి నాగేశ్వరరావు, కొండపల్లి శ్రీనివాస్, రావూరి ఉపేందర్ రావు, పిడబ్ల్యూ జిల్లా నాయకురాలు మోకాళ్ళ సుగుణ, ఐఎఫ్టియు ఏరియా కమిటీ నాయకులు రామిశెట్టి నరసింహారావు, డి.నూనేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగనని చేపట్టి రిజర్వేషన్లు కల్పించాలి : బి.ఎస్.పి



**గుండాల జులై 31 ప్రధాతవార్త :**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీ సి కుల గణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్లు చట్ట బద్ధత కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నాయకుడు బొమ్మెర రాంబాబు గురువారం డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీ.సి కులాల రిజర్వేషన్ విషయం కేవలం వారి ఎన్నికల నినాదమె తప్ప. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు బీ సి కులాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. రాజ్యాంగంలో బీ సి కులాల అభ్యున్నతి కోసమే డా. అంబేద్కర్ 340 అధికరణ పొందపరిసితె రాజ్యాంగం అమలులోకి వచ్చి 90 సంవత్సరాలు కావస్తున్నా ఎందుకు ఈ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేయడం ఏమిటని ప్రశ్నించరు. బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థపాకులు గౌ. మాన్య శ్రీ కాన్షిరాం గారు 1992 సంవత్సర కాలంలో అప్పటి ప్రధాని వి పి సింగ్ హయం లో బీ సి కుల గణన చెయ్యాలని పార్లమెంట్ సమావేశాల్లో వత్తిడి చేస్తే ఆనాడు బీ సి కులాల జాబితా రిపోర్ట్ చెయ్యలని అప్పటి ఉప ప్రధాని దేవీలాల్ గారిని కమిషన్ గనియమించిది. ఆ తర్వాత ఏర్పడిన బీజేపీ పార్టీ బీ సి కులాల జాబితాను పట్టించుకోకుండా వ్యవకరించిదని ఈ సందర్భంగా గుర్తు చేసినారు. ఈ దేశంలో బీ సి కులాల అభ్యున్నతి కోసం పని చేసే ఏకైక పార్టీ ఒక్క బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)అనే విషయాన్ని(బీసీ/ఎస్సీ /ఎస్టి)క్రైస్తవ మరియు ముస్లిం సోదరులు సంబండ కులాలు జోతీరావుపూలే,అంబేద్కర్ మాన్యశ్రీ కాన్షిరాం పని విదానం బావి బారత ప్రధాన మంత్రి కుమారి మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్ పార్టీలో పని చేసి రాజ్యాధికారం సాదించిన నాడే ప్రజల సమస్యలను పరిష్కరించబడతయని అన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, జూలై 31 ప్రభాతవార్త:



మండల కేంద్రం అశ్వారావుపేట రైతు వేదికలో ఐదు రోజులపాటు నిర్వహించే సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోప్ ఆకాంక్షమేళ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. అనంతరం వేదాంతపురం పంచాయతీ తిమ్మాపురం గ్రామంలో పోడుపట్టాలు పొందిన రైతుల ప్లాంటేషన్లను సందర్శించి ప్రభుత్వం ద్వారా మంజూరు కాబడ్డ బోరు మోటర్లు విద్యుత్తు ౘలైన్‌ల వివరాలు పరిశీలించి స్థానిక రైతులతో ప్రభుత్వం అందించే కార్యక్రమాలను సక్రమంగా వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. వ్యవసాయ శాఖద్వారా అమలౌతున్న సబ్సిడీ విత్తనాలు, రైతు భరోసా, రైతు భీమా, పిఎం కిసాన్ ఫార్మర్ రిజిస్ట్రీ, ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ రవికుమార్, ఎఓలు శివరామ్‌ప్రసాద్, చంద్రశేఖర్‌రెడ్డి, అరుణ్‌బాబు, వినయ్, అనూష, ఎఇఓలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే:

కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే జారె మండలంలో పర్యటించి నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఆర్ పద్మావతి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే గ్రామంలో మిండా చిన్న దుర్గయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆకుల నాగమణి చిత్రపటానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వినాయకపురం కళ్యాణమండపం నందు తిరుమల కుంట గ్రామానికి చెందిన చీమకుర్తి శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. తిరుమలకుంట గ్రామంలో పల్లేల తరుణ్‌తేజ చెల్లెలి నిశ్చయ తాంబూలాల వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. దమ్మపేట మండలం అంకంపాలెం ౘటెబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఐటీడీఏ భద్రాచలం ఆశ్రమ పాఠశాల నందు 35 సంవత్సరాలు విధులు నిర్వహించి ఉత్తమ వంట మనిషిగా అవార్డు అందుకున్న సోయం రాములమ్మ పదవీ విరమణ వేడుకలో పాల్గొని అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తంగెళ్ళమూడి వర్ధంతి

దమ్మపేట రూరల్ జూలై 31 ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో అమర జీవులు కామ్రేడ్ మురాహరి మస్తాన్ రావు, కొలిక్కి పోగు పిచ్చయ్య, తంగేళ్లమూడి సత్యనారాయణ వర్ధంతులను సిపిఎం మండల గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మొదటిగా స్మారకస్తూపం వద్ద పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి పిట్టల అర్జున్ ఎగరవేశారు. తంగేళ్లమూడి చిత్రపటానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్కిస్ట్ సిద్ధాంతాన్ని నమ్మి జీవితాంతం ఎర్రజెండాలు ఎత్తుకొని పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి



చేశారని వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్మికులు ,వ్యవసాయ కార్మికులు, రైతుల తరఫున మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. వారి సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ, సిహెచ్ బ్రహ్మయ్య, కూచిపూడి రవి, ఎస్.కె నబి, కొలికి పోగు ప్రశాంత్, సుమంత్, ఆరుకుట్ల రాంప్రసాద్, లక్ష్మన్న చీకటి లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, తంగెలమూడి రమేష్, మురహరి రఘు ,నాగు, చంద్రకళ ,కొలికి పోగు పెద్దోడు తదితరులు పాల్గొన్నారు.

# వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

అశ్వాపురం (ప్రభాతవార్త):

రెవిన్యూ, గృహ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో కలిసి సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్ నిర్మాణం కొరకు బిజీ కొత్తూరు గ్రామంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు, కాలువ నిర్మాణ పనుల కోసం జరిపినట్టు వంటి బాంబ్ పేలుళ్ళ వలన నివాస గృహాలు పగుల్లు వచ్చి దెబ్బతిన్న సుమారు 50 ఇళ్లకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసి భూ నిర్వాసితులను ఆదుకోవాలని మరియు మొండికుంట గ్రామానికి చెందిన పోడు రైతుల సమస్యకు సంబంధించి మొండికుంట మాజీ ఎంపీటీసీ



కమటం నరేష్,పర్వత నరేష్, పోడు రైతులు వినతి పత్రం అందచేశారు.

# పోరాట యోధుడు పూనెం లింగన్నకు విప్లవ జోహార్లు..

## - ఉమర్ బుచ్చన్నగూడెం గ్రామంలో వర్ధంతి కార్యక్రమం

అన్నపురెడ్డిపల్లి, జులై 31(ప్రభాతవార్త):

ఆదివాసీల సంక్షేమ యోధుడు పూనెం లింగన్నకు న్యూడెమోక్రసీ పార్టీ తరుపున విప్లవ జోహార్లు అర్పించారు.అన్నపురెడ్డిపల్లి మండలం బుచ్చన్నగూడెం గ్రామంలో కీసరి రామారావు అధ్యక్షతన పూనెం లింగన్న ఆరో వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు.వర్ధంతిసభలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(మార్క్సిస్టు లెనినిస్ట్)న్యూడెమోక్రసీ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె ఉమర్ మాట్లాడుతూ పూనెం లింగన్న చిన్నతనంలోనే సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడై ఆదివాసీ ప్రజల హక్కుల కోసం న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అడవిలో తుపాకీ చేతపట్టి.భూ పోరాటాల్లో... ప్రజా పోరాటాల్లో పాల్గొన్నాడని.శక్తి వంచన లేకుండా పోరాటాల్లో ముందుభాగాన నిలిచాడన్నారు.ఇల్లందు,గుండాల ప్రాంతాలకే పరిమితం కాకుండా




రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రజాపోరాటాలకు లింగన్న అలుపెరగని కెరటంలా ఎగిసిపడ్డాడని.ప్రజల కోసం పోరాడిన లింగన్నను ఆరు సంవత్సరాల క్రితం పోలీసులు కాల్చి చంపారని.నిత్యం ఆదివాసీల గిరిజనులు పక్షాన నిలబడి ప్రజా పోరాటం చేసి.తన నిండు ప్రాణాలర్పించిన యోధుడు అన్నారు.లింగన్న ఆశయాలను స్మరిస్తూ ప్రజలు విప్లవశక్తులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.వర్ధంతి కార్యక్రమంలో ధర్మరాజు, పొట్ట శ్రీను,పూసం శివ,పొట్ట రాజు,గడ్డం గోపాలరావు,గడ్డం కృష్ణయ్య,సవలం రాధా,సవలం రాఘవమ్మ,గడ్డం తిరుపతమ్మ,పూసం భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.




# పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, జూలై 31 ప్రభాతవార్త:



మండలంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ క్రమంలో మండలంలోని మల్కారం గ్రామంలో రావూరి వంశీకృష్ణ, నల్లంటి సాయికుమార్‌చే నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహను రక్త పరీక్షా కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేసి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం మండలపల్లి గ్రామంలో దారా రంగారావు మనవడు మేఘన బాబు అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంకంపాలెం గ్రామంలో ౘబెట కన్నమ్మ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ దమ్మపేట మండల అధ్యక్షులు కాకా రమేష్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు సొంగ ఏసుమణి, మండల నాయకులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురం పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

అశ్వారావుపేట రూరల్, జూలై 31 ప్రభాతవార్త:



మండల పరిధిలోని అచ్యుతాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. పలువురు విద్యార్థులచేత తరగతి గదిలో బోర్డుపై ఇంగ్లీష్ పదాలను రాయించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. తరగతి నిర్వహణలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. వారితో నేలపై కూర్చొని అక్షరాలు దిద్దించారు. అలాగే చిన్నారులకు అందిస్తున్న ఆహార వంట సరుకులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.



# వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సీతక్క

మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచన..
ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడేనన్న మంత్రి..
మానవతా దృక్పథంతో పనిచేయాలని ఆదేశాలు..





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి సీజనల్ వ్యాధులపై వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రివెన్షన్ బెటర్ దెన్ క్యూర్ అనే నినాదానికి బద్ధులై పనిచేయాలని, వైద్యుడుగా కనిపించే దేవుళ్ళని వైద్యశాఖకు తెలుపుతూ, వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ, అతిసార, టైఫాడ్లపై చికిత్సతో పాటు గ్రామాలలో గ్రామ పెద్దలు యువకుల సమూహంతో అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, అప్పుడే ప్రజలు వ్యాధి నియంత్రణ పట్ల చైతన్య వంతులు అవుతారని తెలిపారు. దట్టమైన అడవి ప్రాంతాలు, రోడ్డు సౌకర్యం లేని గ్రామాలలో ఉదయాన్నే గ్రామాలకు వైద్య సిబ్బంది చేరి ఇంటింటి సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సను అందించి ఉచిత వైద్య శిబి రాలను నిర్వహించాలని వైద్య సిబ్బందిని సూచించారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారికి పరీక్షలు, మందులు సకాలంలో అందించాలని అన్నారు. రాబోయే రెండు నెలలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే అని, మానవతా దృక్పథంతో పనిచేయాలని,రోగులపట్ల ప్రేమ,వాత్సల్యంతో వైద్యం అందిస్తే ప్రజలలో వైద్యుల పేర్లు చిరకాల నిలుస్తుందని,వైద్య సిబ్బంది సమయాన్ని పాటించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలను అందించాలని జనరల్ హాస్పిటల్ అధికారులను సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట ప్రణాళిక తయారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఆరోగ్య కేంద్రానికి ముందస్తుగానే నిధులను మంజూరు చేశామని గత సంవత్సర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగానే వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై పటిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకొని చివరి సర్వే,ఆంటీ లార్వా చర్యలను, నిర్వహిస్తున్నామని హైరిస్కు గ్రామాలను ముందస్తు గానే గుర్తించి ఆ గ్రామాలలో దోమల నియంత్రణకై యాంటీ లార్వా స్ప్రే, ఫాగింగ్ లాంటి చర్యలు తీసుకున్నామని దానితోపాటు ప్రతి గ్రామంలో ఇప్పటి వరకే రెండు పర్యాయాలు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఆశ్రమ స్కూల్లో కూడా వైద్య శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు వైద్య చికిత్సలను అందించటంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార ప్రాముఖ్యత మీద అవగాహన కార్య క్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ఇతర శాఖలు అధికారులు పాల్గొన్నారు.

## విద్యారంగం బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువు తున్న పదవ తరగతి,తరగతి గదులను పరిశీలించి విద్యార్థినిలతో తెలుగు, ఇంగ్లీష్ ,హిందీ సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, తెలుగు, ఇంగ్లీష్ పై పట్టు ఉండాలని, విద్యార్థులతో తెలుగు చదివించారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పోటీ తత్వంలో భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలని అన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు.పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన, డిజిటల్ క్లాసు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. 3 వ తరగతి విద్యార్థిని డిజిటల్ స్క్రీన్ లో ఇంగ్లీష్ పదాలను చదువుతుండగా కలెక్టర్ వీక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## డర్ర దామోదర్ పుట్టినరోజు వేడుకలు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త** వాడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో డర్రా దామోదర్ జన్మ దిన వేడుకలు వి అర్ కె పురంలో నిర్వహించారు. బీసీ మర్రి గూడెం వాడబలిజ సేవా సంఘం యూత్ కమిటీ ఆధ్వర్యంలో డార్రా దామోదర్ గారికి పుట్టినరోజు వేడుకలు నిర్వహించి సాల్వాతో సత్కరించి కేకు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో గగ్గూరి రమేష్, బొల్లె వంశీ, బంధ నాగేంద్ర, పానెం కిషోర్, బొల్లె కిషోర్,గగ్గూరి సంతోష్, కుప్ప రామ్ చరణ్, బొల్లె సాయి తేజ, తోట మురళి సాగర్, సాత్విక్, బద్ది రవీంద్ర, కొప్పుల ప్రణయ్, బొల్లె రాకేష్, బొల్లె రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సర్వే ను అడ్డుకున్న గిరిజన మహిళలు రెవెన్యూ అధికారులతో వాగ్వాదం

**ప్రభాతవార్త ఏటూరు నాగారం జులై 31:** మండల కేంద్రంలోని ఎక్కెల గ్రామంలో ఉన్నటువంటి సెరికల్చర్ ప్రభుత్వ భూమిని వరద ముంపు గ్రామాల ప్రజలకు ఇండ్ల స్థలాల కేటాయింపు కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే నిర్వహించుచుండటంతో ఇట్టి సర్వే ను అదే గ్రామం నకు చెందిన ఈ సం స్వరూప, యాలం మహాలక్ష్మి మరి కొంతమంది గిరిజన మహిళలు సర్వేను అడ్డుకునీ ఈ భూమి తమదే నంటూ మేము గిరిజనులం మాకు అన్ని రకాల హక్కులు ఉంటాయంటూవాగ్వాదానికి దిగి సర్వే అడ్డుకున్నట్లు ఆర్ ఐ కిరణ్ తెలిపారు . ఆర్ ఐ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోనిఎక్కె ల గ్రామంలో రెవెన్యూ పరిధిలోని సెరికల్చర్ 13 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అందులో కొంత భాగం గార్డెన్స్ స్కూల్స్ మరియు కొంత భాగం గతంలో కుందేళ్ళ ఫారం కొరకు కేటాయించడం జరిగిందని, 13 ఎకరాల సెరికల్చర్ భూమి ఇందులో 146 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి అని 92 96 97 సర్వే నెంబర్లు గల భూమిని గతంలో ఐటీడీఏ కొనుగోలు చేసి సెరికల్చర్కు అప్పగించిందని ఆర్ ఐ తెలిపారు. వరదముంపు గ్రామాల ప్రజల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇళ్ల స్థలాల కేటాయింపు కొరకు గురువారం సర్వే నిర్వహించుటకు వెళ్లగా పైన తెలిపిన వారు అడ్డుకొని ఈ భూమి తనదేనని గొడవ కు దిగడంతో తాసిల్దార్ జగదీశ్వర్ దృష్టికి మరియు ఈ విషయాన్ని స్థానిక పోలీసుల దృష్టికి తీసుకొని వెళ్లడంతో పోలీసులు వచ్చి ఇక్కడ ఇలాంటి గొడవలు పెట్ట వద్దని మీ వద్ద ఆధారాలు ఏమైనా ఉంటే రేపు తీసుకొని రాగలరని చెప్పడంతో గొడవ సద్దు మని గిందనీ ఆర్ ఐ కిరణ్ తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## పట్టా దారుల వివరాలను పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలి..

రెండు రోజుల్లో రిపోర్ట్ అందించాలని ఆదేశాలు.
రాష్ట్ర సిసిఎల్ఎ..కమిషనర్ లోకేష్ కుమార్,
సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త,** హైదరాబాద్ నుండి సిసిఎల్ఎ, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్, రాష్ట్ర స్థాయిలో పైలట్ ప్రాజెక్ట్ (రీసర్వే) లో ఎపికైన ఖమ్మం, సంగారెడ్డి, జగిత్యాల, మహబూబ్ నగర్, ములుగు జిల్లాల కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. సిసిఎల్ఎ, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన ఖమ్మం, సంగారెడ్డి, జగిత్యాల, మహబూబ్ నగర్, ములుగు జిల్లాలలోనీ ఒకొక్క గ్రామం వారిగా డ్రోన్ రీ సర్వే వివరాల ప్రగతిని సమీక్షి ంచారు.అధికారులకు పలు, సూచనలు సలహాలు అందజేశారు. మిగిలి ఉన్న భూ రీ సర్వే నంబర్లకు సర్వే సిబ్బందిని పంపించి సర్వే పూర్తి చేసి,సర్వే చేసిన పట్టదారుల వివరాలు,పహాని లోని వివరాలు ఎంక్వైరీ చేసి 2 రోజులలో రిపోర్ట్ పంపించాలని కలెక్టర్లను కోరారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ. సర్వే సిబ్బందికి ఫీల్డ్ వెళ్ళి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా.. చట్టం ప్రకారం.. నిబంధనల మేరకు వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు.ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, వెంకటాపురం తహసిల్దార్ వేణుగోపాల్, పాల్గొన్నారు.

## ఏజెన్సీలో అనుమానితులపై పోలీసుల డేగ కన్ను

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త,** మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. అంతర్ రాష్ట్ర సరిహద్దుల నుండి ములుగు జిల్లా ప్రాంతంకి వచ్చి పోయే వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. అటవీ సరిహద్దు గ్రామాలపై నిఘా పెంచారు. వాస్తవంగా ఛత్తీస్‌గఢ్, ఏవోబీలో మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి.ఈ నేపథ్యంలో క్యాడర్‌లో ఆత్మస్థైర్యం నింపడానికి వారోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి మావోయిస్టులు యత్నిస్తున్నారని వినికిడి.ఈ నేపథ్యంలో పోలీస్ బలగాలు అడవులను జల్లెడపడుతునట్టు సమాచారం.ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెంకటాపురం పోలీసులు ప్రత్యేక కార్యాచరణతో పకడ్బందీగా అడుగులు వేస్తున్నారు.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు,సిఐ వెంకటాపురం వారి సూచనతో వెంకటాపురం మండలం, నూగూరు గ్రామ సమీపంలో ఎస్ఐ కొప్పుల.తిరుపతిరావు వాహనాలను తనిఖీలు చేపడుతూ,ఏజెన్సీ ప్రాంతంలో అనుమానితులుగా సంచరిస్తున్న వారిపై డేగ కన్నేశారు.ఈ తనిఖీలలో ఎస్ఐ కొప్పుల. తిరుపతిరావు, ప్రొబేషనరీ ఎస్సైలు సాయికృష్ణ,తిరుపతి రెడ్డి,సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బందితో పాల్గొని విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు.



## సీఐ రమేష్ నుకలిసి శుభాకాంక్షలు తెలిపిన పెరక సంఘం నాయకులు

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం),ప్రభాతవార్త** వెంకటాపురం (నూగూరు)సీఐగా బాధ్యతలను చేపట్టిన ముత్యం రమేష్ ను గురువారం పెరిక సంఘం నాయకులు మర్యాధ పూర్వకంగా కలిశారు. శుభా కాంక్షలు తెలిపారు.శాంతి భద్రతలు కాపాడాలని కోరారు.ఈ సందర్భంగా పెరిక సంఘం నాయకులు సిఐ రమేష్ కు శాలువా కప్పి సన్మా నించారు. ఈ కార్యక్రమంలో పల్నాటి నాగేశ్వరరావు, చిడెం సాంబ శివరావు, చిట్టెం ఆదినారాయణ,పల్నాటి ప్రకాష్ రావు, క్యాప నరసింహా రావు, చిట్టెం వాసు, చిట్టెం రవి, తిప్పని సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజనకార్మికులు బిల్లులు చెల్లించండి

## - ఏఐటీయుసీ ఆధ్వర్యంలో ధర్నా...




సత్తుపల్లి జులై 31 ప్రభాతవార్త :


మండల పరిధిలోని మధ్యాహ్నం భోజనం కార్మికులకు చెల్లించాల్సి న బిల్లులు వెంటనే చెల్లించాలని మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ కార్యాలయం ముందు గురువారం ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎంఈఓ ఎన్ రాజేశ్వర రావుకి వినతిపత్రం అందించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులకు గత నాలుగు నెలలుగా పెండింగ్ బిల్లులు రాక కిరాణా షాపుల వద్ద, కూరగాయల షాపుల వద్ద, కోడిగుడ్ల షాపుల వద్ద, వేలాది రూపాయల అప్పులపాలై ఉన్నారని తక్షణమే ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రావలసిన పెండింగ్ బిల్లులను చెల్లించి వారు ఆదుకోవాలని కోరారు. అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు తెలంగాణ రాష్ట్ర గవర్నమెంటు ఎన్నికల హామీలో భాగంగా మధ్యాహ్నం భోజనం వర్కర్ ఒక్కొక్కరికి పదివేల రూపాయలు వేతనం పెంచుతామని హామీ ఇచ్చి ఉన్నారని తక్షణ హామీని అమలు చేయాలని కోరారు. అలాగే పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు అనుగుణంగా మెనూ చార్జీలను పత్తి పిల్లవాడికి 25 రూపాయలకు ఇవ్వాలని కోరారు. అలాగే మధ్యాహ్నం భోజనం పథకంకార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి అన్నారు. కార్మికులకు ఈఎస్ఐ.పీఎఫ్. పెన్షన్. ప్రమాద బీమా కల్పించాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సత్తుపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు తెలగారపురామారావు కర్నాటి బసవయ్య. మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ సత్తుపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు కుంట వెంకమ్మ. మహదేవ లక్ష్మి. ఎస్కె రహిమునిస. పూచి సీత. నాగలక్ష్మి. పొదిలి జయమ్మ. సత్యవతి. కృష్ణవేణి. రాజ్యలక్ష్మి. కనకదుర్గ. జరీనా. శ్రీలక్ష్మి. శ్యామల. నాగేశ్వరమ్మ. సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్ అయిన సింగరేణి ఉద్యోగులు...

## - ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం..

సత్తుపల్లి జూలై 31 ప్రభాతవార్త:





సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తూ గురువారం పదవి విరమణ చేయుచున్న బొంతు రమేష్ బాబు ( డిప్యూటీ సూపర్డెంట్ ), డి.వెంకటేశ్వరరావు ( జనరల్ అసిస్టెంట్ ), ఉద్యోగులను ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో జే వి ఆర్ ఓ సి లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్, వారి బృందం పాల్గొని పూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించి అభినందన జ్ఞాపకను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొంతు రమేష్ బాబు , వెంకటేశ్వరరావు లు సింగరేణిలో సుమారు 39 సంవత్సరాలు రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు.సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన ఉద్యోగులు బొంతు రమేష్ బాబు , డి.వెంకటేశ్వరరావు లు అధికారుల , సూపర్వైజర్ల, తోటి ఉద్యోగుల మన్ననలు పొందారని రామారావు, క్రాంతి కుమార్, లు అన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , సిహెచ్పి ఇన్చార్జ చంద్రమోళి , నాయకులు ప్రసన్న , కిషన్ రావు , శ్రీధర్ , మురళి , రషీద్ , బాలకృష్ణ , కాజా , శ్రీనివాసరావు , వెంకటేశ్వర్లు , పొట్టి కిరణ్ , కేతనేని శ్రీనివాస్ , రాము , మొయినుద్దీన్ , రమేష్ , మోహన్ , కట్ట కృష్ణ , యాకూబ్ షరీఫ్ , రమేష్ , గోపి , రాజేందర్ , షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు. సిహెచ్ పి లో రిటైర్డ్ అయిన ఉద్యోగులు... పిట్టరుగా విధులు నిర్వహిస్తున్న నాగేంద్రరావు, ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ లక్ష్మణరావు గురువారం పదవి విరమణ పొందగా వారిని ఐఎన్టీయూ సి పిట్ సెక్రెటరీ పోగులు నాగేశ్వరావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ వారి బృందం పాల్గొని శాలువాలతో వాళ్ళ ను ఘనంగా సన్మానించి జ్ఞాపకను అందజేశారు. సింగరేణిలో వీరు 38 సంవత్సరాల పాటు విధులు నిర్వహించే మంచి ఉద్యోగులుగా గుర్తింపు పొందారని నాగేశ్వరరావు, క్రాంతి కుమార్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏంటిసి నాయకులు గుండేటి రమేష్ వెంకన్న చంద్రగిరి మోహన్ బండి రామకృష్ణ చంద్రశేఖర రత్నాకర్ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# ట్రంప్ తో మీ కౌగిలింతలు ఆపండి...

## - భారతదేశ కోసం ప్రజల కోసం పనిచేయండి...

## - అమెరికా కోసం కాదు..

## - సిపిఐ జిల్లా నాయకుడు దండు...




సత్తుపల్లి జులై 31 ప్రభాతవార్త :

భారత్ పై ఆంక్షలు విధిస్తూ రోజురోజుకు తన వికృత రూపాన్ని ప్రదర్శిస్తూ భారతదేశంపై పెత్తనానికి ప్రయత్నిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో మోడీ మీ కౌగిలింతలు ఆపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఎద్దేవా చేశారు. సత్తుపల్లిలో గురువారం పత్రికలతో మాట్లాడుతూ ఇంతకుముందే భారత దేశ యువకులకు అమెరికా సంస్థలు ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వొద్దని ముందు అమెరికా దేశస్థులు ఇచ్చిన తర్వాతే మిగతా వారికి ఇవ్వాలంటూ అల్టిమేట్ ఇచ్చి వారం గడవక ముందే ఇప్పుడు రష్యా తో భారతదేశం వ్యాపారం చేస్తున్నందుకు అదనంగా 25 సుంకాలు వేస్తున్నట్లు ప్రకటించడమే కాకుండా అదనంగా జరిమానాలు విధిస్తామంటూ అది ఆగస్టు ఒకటి నుంచి అమలవుతుందని హుకుం జారీ చేస్తూ భారత్ పై ఆంక్షలు మీద ఆంక్షలు పెడుతుంటే మోడీ ఇంకా ట్రంపులు నా మిత్రుడు అంటూ కౌగిలింతల మీద కౌగిలింతలు చేసుకోవడం ఇది దుర్మార్గమైన చర్య అని దండు విమర్శించారు. పెహల్గాం దాడుల తర్వాత సింధూర్ యుద్ధం ప్రకటించిన నేపథ్యంలో భారతదేశం మొత్తం మోడీకి అండగా నిలబడితే భారత ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ అర్థాంతరంగా యుద్ధాన్ని ఆపివేసి భారత దేశ సైనిక శక్తిని మనోభావాలు, ప్రజల యొక్క మనోభావాలను దెబ్బతీశారని విమర్శించారు. సింధూర యుద్ధం ఆపటానికి తానే కారణమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక సందర్భాల్లో ఇప్పటికి 29 సార్లు ప్రకటన చేస్తే ప్రధానమంత్రి సమాధానం చెప్పకుండా పార్లమెంట్లో సమాధానాన్ని దాటవేస్తున్నారని విమర్శించారు. పార్లమెంటును భారత ప్రజల సైతం పక్కదారి పట్టిస్తూ అమెరికాకు వంతపడటం మానుకోవాలని హితువు పలికారు. నెహ్రూ కాలం నాటి భారతదేశా అలీన విదేశాంగ విధానాన్ని అమెరికాకు గులాం గిరి చేస్తున్న విధానాన్ని వెనక తీసుకొని భారతదేశన్ని అమెరికా అతిపెద్ద మార్కెట్ గా చూస్తూ వ్యాపారం కోసమే మనతో దోస్తీకి సిద్ధమవుతుంది తప్ప మన దేశ ప్రయోజనాలను దెబ్బతీస్తున్న అమెరికా కుట్ర నుండి బయటకు వచ్చి మన దేశ సర్వసత్తాక సార్వభౌమత్వాన్ని లౌకిక రాజ్యాంగాన్ని కొనసాగించాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు.

# సార్వత్రిక సమ్మెను నోవర్క్ నోపేగా గుర్తించాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31 :

సింగరేణి సంస్థలో జూలై 9న నిర్వహించిన సార్వత్రిక సమ్మెను నోవర్క్ నోపేగా గుర్తించి సింగరేణి కాంట్రాక్టు వర్కర్లకు ఎలాంటి పెనాల్టీ విధించవద్దని కోరుతూ ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెం హెడ్ఆఫీసులో జీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ రాష్ట్రనాయకులు ఎస్డీ నాసర్పాష తదితరులు పాల్గొన్నారు.






# కల్లూరు మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు, జులై 31, ప్రభాతవార్త:



కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కాలంలో మృతి చెందిన పలు కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం వారి నివాస గృహాలకు వెళ్ళి పరామర్శించి ఓదార్చారు. వెంకటాపురం గ్రామంలో వినుకొండ సుశీలమ్మ ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తాళ్లూరు గ్రామంలో మట్టా హనుమంతరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పెద్దకొరుకోండి గ్రామంలో కోమటి రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వెంకటాపురం గ్రామంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు దుర్గయ్య కిడ్నీ సంబంధిత సమస్య తో బాధపడుతుండగా వారి నివాస గృహానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శించి త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. పోచవరం ఎస్సీ కాలనీలో జరిగిన దశదిన కార్యక్రమంలో సండ్ర పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో మాజీ జెడ్పీటీసి సభ్యులు కట్టా అజయ్ కుమార్, పోచవరం సొసైటీ ఛైర్మన్ నర్వనేని అంజయ్య, చింతలపూడి బారిస్టర్, తాళ్లూరి శ్రీనివాసరావు, రాఘవరావు, గోపాల్, ఆయా గ్రామ శాఖల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ పాఠశాలను తనిఖీ చేసిన కల్లూరు విద్యాశాఖ అధికారిని పి. నివేదిత

కల్లూరు, జులై 31, ప్రభాతవార్త:



ఇటీవల కొన్ని పరిణామాల దృష్ట్యా ఖమ్మం కలెక్టర్ ఆదేశానుసారం.. మండలంలోని మండల స్థాయి అధికారులు మండలంలోని వివిధ హాస్టళ్ళ ను గురువారం కల్లూరు విద్యాశాఖ అధికారిని పి. నివేదిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి బ్రేక్ ఫాస్ట్, లంచ్, రాత్రి భోజనం చేయాలని.. పాఠశాలలోని వసతులు, వాష్ రూమ్స్.. కానీ మరి ఏదైనా ఇబ్బందులు ఉంటే పరిశీలించి తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకి ఆర్డర్ వేశారు. కల్లూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం విద్యార్థులతో కలిసి భుజించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని, ఉపాధ్యాయులతో రివ్యూ మీటింగు జరిపారు. తదుపరి కళాశాలలోని అన్ని విషయాలపై కలెక్టర్ కి విన్నవిస్తామని తెలియజేశారు. చిన్నారులతో కలిసి రాత్రి డిన్నర్ చేయడం చాలా ఆనందాన్నిచ్చిందని తెలియజేశారు.



# వార్త ఎఫెక్ట్

**- స్పందించిన పంచాయతీ అధికారులు**

**తిరుమలాయపాలెం, జూలై 31(ప్రభాతవార్త):**







వార్త తెలుగు దినపత్రికలో బుధవారం ప్రచురమైన "ఏలువారిగూడెం చేతిపంపు ఆవరణంలో పారిశుద్ధం కరువు" అనే శీర్షిక కథనంపై గురువారం పంచాయతీ అధికారులు వెంటనే స్పందించారు. కార్యదర్శి స్నేహలత ఆదేశాల మేరకు.. పంచాయతీ సిబ్బంది ఉదయాన్నే చేతిపంపు అవరణంలో ఉన్న చెత్తను,గడ్డిని పూర్తిస్థాయిలో తొలగించారు. వార్త కథనంతో పంచాయతీ అధికారులు సంధించినందుకు ఆ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# కామ్రేడ్ పూణెం లింగన్నకు న్యూడెమోక్రసీ నివాళి.!

**తిరుమలాయపాలెం, జూలై 31(ప్రభాతవార్త):**



ప్రతిఘటన పోరాటయోధుడు సిపిఐ,ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూణెం లింగన్న 6వ వర్ధంతి సందర్భంగా, తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..కామ్రేడ్ లింగన్న తన యవ్వన జీవితం మొత్తం ఆదివాసి హక్కుల కొరకు, పోడు సాగుదారుల కొరకు, దున్నేవాడికే భూమి దక్కాలని నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,ఎంఎల్ న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి.రమేష్ డివిజన్ నాయకులు గొర్రెపాటి.వీరస్వామి గ్రామ కార్యదర్శి ఆడెపు.నగేష్, బింగి శ్రీను, సకినాల. వెంకన్న, రామకృష్ణ, సంజీవ, ఉప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్**

**నేలకొండపల్లి, జూలై 31 ప్రభాతవార్త :**



విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఫోనుకుల సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలోను, హాస్టల్స్ లో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ నేలకొండపల్లి జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు చెరువుమాదారం, రాయిగూడెం, బోదులబండ, రాజేశ్వరపురం ప్రభుత్వ హాస్టల్స్ లో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నామన్నారు విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని చెప్పారు. శిథిలావస్థకు చేరిన భవనాలలో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ ఎప్పుడు ఏమి జరుగుతుందోనని తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారన్నారు. పాఠశాలలు, హాస్టల్స్ లో విద్యార్థులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలైన మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీరు, కాంపౌండ్ వాల్ లేకపోవడం వంటి సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు బెడ్ షీట్లు, దోమతెరలు లేకపోవడంతో సీజనల్ వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పాఠశాలలు, హాస్టల్స్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, మధ్యాహ్నం భోజనానికి నిధులు పెంచాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సర్వేలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు హరీష్, కళాశాల అధ్యక్షులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బచ్చోడు గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు.!

**తిరుమలయపాలెం, జూలై 31(ప్రభాతవార్త) :**




సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని, ఇంటి నీటి తొట్లను ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ఆరబెట్టి వాడుకోవాలని ఏఎన్ఎం ఉమారాణి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్ తెలిపారు. తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోని బచ్చోడు గ్రామ పల్లె దావఖాన ఉపకేంద్రంలో ప్రజల ఆరోగ్య దృష్ట్యా గురువారం బచ్చోడు గ్రామంలోని ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ఏఎన్ఎం ఉమారాణి, హెల్త్ అస్టెంట్ సుధాకర్, ఆశ వర్కర్లు సుకన్య, సైదమ్మ పాల్గొన్నారు. రోగులకు డెంగ్యూ ,మలేరియా బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి ఆరోగ్య పరీక్షలు చేశారు. మరియు మందులు కూడా ఉచితంగా అందిచారు. ఈ సందర్భంగా ఉమారాణి, సుధాకర్ మాట్లాడుతూ...సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని, ఇంటి నీటి తొట్లను ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ఆరబెట్టి వాడుకోవాలని, ఈ ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉన్నట్లయితే చికెన్ గున్యా, డెంగ్యూ వంటి వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని తెలిపారు.

# తెలుగు దేశం పార్టీ భావజాలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: నర్సింగ్ సుధాకర్

**- గ్రామంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం**

**అన్నపురెడ్డిపల్లి, జులై 31(ప్రభాతవార్త):**



అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సమావేశం గురువారం నిర్వహించారు. గ్రామంలోని ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ బావుట కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. నాయకుడు నర్సింగ్ సుధాకర్ మాట్లాడుతూ తెలుగు ప్రజల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయమే ధ్యేయమైన తెలుగుదేశం పార్టీ బలోపేతానికి... అశ్వారావుపేట నియోజకవర్గం ఇన్చార్జ్ కట్రం స్వామి దొర సుచనలతో కార్యకర్తలందరు ఐక్యమత్యంతో సైనికుల్లా కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ భావజాలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ సంకల్పంలో కీలక పాత్ర పోషించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాగళ్ళ రమేష్, నర్సింగ్ సుధాకర్, రాయల నాగేశ్వరావు, అటిక నాగేశ్వరావు, మడ్డి వెంకటేశ్వరావు, వల్లేపు వెంకటేశ్వరావు, బత్తుల శ్రీను, చెనిబొయిన వెంకన్న, నర్సింగ్ కృష్ణ, నూతక్కి శ్రీను, గుర్రం వెంకటేశ్వర్లు, ఇనపనూరి సుందరం, తాటి రాంబాబు, రాచకొండ నాగరాజు, చనగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్**

**నేలకొండపల్లి, జూలై 31 ప్రభాతవార్త:**




జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీగా అమలు చేసి వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం బోదులబండ గ్రామం నందు జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కమిటీ మహాసభకు అధ్యక్ష వర్గంగా ఆ సంఘం నాయకులు కె.వి రామిరెడ్డి, సరస్వతి, వడ్లమూడి నాగేశ్వరరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జెండాను సీనియర్ నాయకులు కట్టెకోల చిన్నకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం మరికంటి సీతారాములు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక సంస్కరణల మూలంగా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు పనులు లేక బ్రతుకు భారంగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణ నేపథ్యంలో పనుల స్వభావాలు పూర్తిగా మారిపోవడంతో వ్యవసాయ కూలీలు ఇతర పనుల వైపు వలస పోతున్నారన్నారు. గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయడంలో, సరైన వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆయన విమర్శించారు. ఫలితంగా అరకొరగా చేపడుతున్న ఉపాధి హామీ పనులతో పాటు చేసిన పనులకు సకాలంలో వేతనాలు రాకపోవడంతో కూలీలు అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. వ్యవసాయ కూలీలు, వారి సమస్యల పట్ల పాలక ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ.12వేలు ఆర్థిక సాయం, కుటుంబంలోని ప్రతి మహిళలకు రూ.2,500లు ఇవ్వడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా రోజువారి కనీస కూలీ రూ.600లు చెల్లించాలని, ప్రతి కుటుంబానికి రెండు వందల రోజుల పని దినాలు కల్పించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కూలీలు, పేదలందరినీ సమీకరించి ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయ ణమాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కె.వి రామిరెడ్డి, నంద్ర ప్రసాద్ లతోపాటు 27 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్. బషీరుద్దీన్ ,నాయకులు కట్టెకోల వెంకన్న, పొట్టపింజర వాణి, పెదపాక మల్లేశ్వరరావు, దుగ్గి నరసింహారావు, వడ్లమూడి నాగేశ్వరరావు, అంగిరేకుల నరసయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు, గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్యా కృష్ణ, గన్యా నాయక్, కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను, అనంత ఎల్లయ్య, కొరదల సీతారాములు, ఆలకుంట్ల గోపి, నాగేంద్రబాబు, ఆలకుంట్ల సీతారాములు, ముంద్రా మధు, షేక్ మెహమూద్, పోతనబోయిన పెరుమాళ్ళు, గురిజాల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సకల సౌకర్యాలతో మండల కార్యాలయాలు





రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఏదులాపురం మున్సి పాలిటీ, ప్రభాతవార్త**

ఏదులాపురం మున్సి పాలిటీ ప్రాంతం తరుణీ హాట్‌లో నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థల పరిశీలఖమ్మం సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం ఏదులాపురం మున్సి పాలిటీ ప్రాంతం తరుణీహాట్‌లో నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలాన్ని మొత్తం పరిశీలించారు. సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ డ్రాఫ్ట్ ప్లాన్ వివరాలను ఆర్అండ్‌బీ అధికారులు, జిల్లా కలెక్టర్ నుంచి మంత్రి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలం పూర్తి స్థాయిలో చదును చేయాలని అన్నారు. ఈ స్థలంలో పాతబడిన, అనవసరమైన నిర్మాణాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి సూచించారు. మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండే విధంగా నిర్మించాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు, డిజైన్ తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ మొదలగు అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండాలని అన్నారు. మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని మంత్రి సూచించారు. అంతర్గంగా 30 ఫీట్ల రోడ్డు వేసేలా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... మండల కార్యాలయ సముదాయం అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేలా ప్లాన్‌లో భాగస్వామ్యం చేయాలని అన్నారు. సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా తాగు నీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫ్లోర్ లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని, అక్కడ త్రాగు నీటి ట్యాప్ ఉండాలని అన్నారు. కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టెందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, మద్దినేని స్వర్ణకుమారి, కాంగ్రెస్ నాయకులు ధరావత్ రాంమ్మూర్తి, కందుకూరి వెంకటనారాయణ, అజ్మీరా అశోక్ నాయక్, సురేష్‌నాయక్, తోట వీరభద్రం, రాజారెడ్డి, సునీల్, తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### డీఎంహెచ్ఓ కళావతి భాయ్

**తిరుమలాయపాలెం, జూలై 31 (ప్రభాతవార్త)**

వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం జిల్లా వైద్యాధికారి (డీఎంహెచ్ఓ) బి.కళావతి బాయ్ అన్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని చంద్రుతండా గ్రామాన్ని గురువారం ఆమె సందర్శించారు. గత వారం రోజులుగా గ్రామంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును పరిశీలించారు. అనంతరం సుబ్లేడు గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని ప్రజలను వైద్య సిబ్బంది అందజేస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..డెంగ్యూ జ్వరం ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, జ్వరంతో బాధపడుతున్న వారందరికీ రక్త నమూనాలు సేకరించాలని, అలాగే గ్రామంలో దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని, నీటి ట్యాంకుల క్లోరినేషన్, వాటర్ లీకేజీలను సమీక్షి ంచాలని అధికారులకు సూచించారు. తాగునీరు కాచి వడపోసి తాగాలని, బయట ఆహార పదార్థాలు తీసుకోకుండా వేడి ఆహార పదార్థాలు భుజించాలన్నారు. జంక్‌ఫుడ్‌లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా భోజనానికి ముందు చేతులు కడుక్కుని పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దుర్గ, డాక్టర్ బి.వసుంధర, ఏ.ఎం.ఓ వెంకటేశ్వర్లు, హెచ్.ఈ.ఓ వెంకటరెడ్డి, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు,ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యమా.. నీ జాడెక్కడ..?





**అశ్వాపురం(ప్రభాతవార్త)**

మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న జాడలేదు. మండలంలో ఏ గ్రామంలో చూసినా చెత్త పేరుకుపోయి వుంటది. కొన్ని కొన్ని మేజర్ గ్రామ పంచాయతీ లలో చెత్త మాత్రం ఏదో విధంగా సేకరించినా మిగిలిన సమస్యలు ఎక్కడికక్కడే ఉంటున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగ్రామాల్లో డ్రైనేజీ లలో పూడికలు తీయక చెత్తతో,చెట్లు పొదలు పేరుకు పోయి నీళ్ల బయటకు వెళ్లక మురికి గుంటలు చెరువులను తలపిస్తున్నాయి. డ్రైనేజీ నీళ్లు కొన్ని ఏరియాల్లో రోడ్లపై ప్రవహిస్తున్నాయి, పాదచారులు దుర్గంధం భరించలేక ముక్కులు మూసుకుంటున్నారు. వాటిలో దోమలు, ఈగలు విపరీతమై డెంగ్యూ మలేరియా మరియు వైరల్ ఫీవర్ల తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసలే వర్షాకాలం కావటంతో ఎక్కువగా ఈ సమస్య పేద ప్రజలు నివసించే ప్రాంతాలలో రావటంతో ఇటువంటి జ్వరాలు వచ్చినప్పుడు వారి కుటుంబాలు ఆర్థికంగా కూడా చాలా నష్టపోతున్నాయి. చెత్త సేకరణ కూడా నిలిచిపోయింది. ఒకటి రెండు గ్రామాలు తప్ప మిగిలిన గ్రామాల్లో చెత్త సేకరణ నిలిచి పోయింది. ఆ ఒకటి రెండు గ్రామాల్లో కూడా ఈ చెత్త సేకరణ అరకొర గానే సేకరించి డంపింగ్ యార్డుల కు తరలిస్తున్నారు. రెండు మూడు రోజులకు ఒకసారి వీధుల్లోకి వచ్చి చెత్త సేకరించే ట్రాక్టర్లు 10 రోజులకు ఒకసారి వస్తె గొప్ప ఇప్పుడు. మిగిలిన గ్రామాల్లో ట్రాక్టర్లు కూడా మూలకు పెట్టిన పరిస్థితి . ఈ కారణంగా గ్రామాల్లో ఎక్కడికక్కడ చెత్త గుట్టలుగా ఉండి దుర్గంధం వెదజల్లుతోంది. గ్రావెల్ రోడ్లు ఉన్నచోట ఈ వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయి. వారిని తాత్కాలికంగా నైనా గ్రావెల్ పోసి మరమత్తులు చేయటం లేదు. ముఖ్యంగా కొన్ని చోట్ల ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడి సెంటర్ లు వున్న ప్రాంతాల్లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. మొత్తంగా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణా లోపం స్పష్టంగా కనిపిస్తోందని మండల ప్రజలు వాపోతున్నారు. పంచాయితీ లలో పాలక వర్గాలు లేక, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రాక, ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో వున్న పంచాయితీ లు అనేక సమస్యలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కనీస వసతులు కూడా సౌకర్యంగా లేవు. ఆర్థిక ఇబ్బందులతో పనులు చేయటానికి కూలీల ను ఏర్పాటు చేసుకోలేక ఉన్నటువంటి మల్టీ పర్పస్ వర్కర్ల సేవల తోనే అన్నీ నెట్టుకు వస్తున్నారు. ఈ వర్షాకాలంలో ఈ పారిశుధ్య పనులు నిర్వహించకుంటే ప్రజలు అనేక రకాల సమస్యలతో ,ముఖ్యంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది .ఈ పారిశుధ్య సమస్యల గురించి రాస్తే రామాయణం చెప్పితే మహాభారతం అంత వుంటది. ఒక్కటే మార్గంఈ సమస్యల పరిష్కారానికి ఒక్కటే మార్గం కనపడుతుంది. ముఖ్యంగా ఈ సీజన్ లో వచ్చే అన్ని సమస్యలు పరిష్కరించటానికి అశ్వాపురం మండలంలోని 24 గ్రామ పంచాయతీ లను రెండు జోన్ లు గా విభజించి ప్రతి జోన్ లో అధికారుల పర్యవేక్షణలో రోజుకో గ్రామం యూనిట్ గా తీసుకొని ఆయా పంచాయితీ లలో ఉండే మల్టీ పర్పస్ వర్కర్ల ను అందరిని ఒక గ్రామానికి కేటాయించి, ఈ పారిశుధ్య పనులు నిర్వహించటం ఒక్కటే మార్గమని, అదే రోజు ఆ గ్రామంలో ఒక హెల్త్ క్యాంపు కూడా నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు. మరి ఆ దిశగా మండల పరిషత్ అధికారులు అడుగులు వేస్తారో లేదో వేచిచూడాలి మరి.